




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SATURDAY 30 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 154 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 30 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 154 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## అమెరికా మాదిరి సరిహద్దు గోడ కడతారా

అక్రమ వలసదార్లపై విధానమేంటి.. కేంద్రానికి సుప్రీం ప్రశ్న



# 2 లక్షల ఎకరాల్లో పంట నష్టం..!

### భారీ వర్షాలు, వరదలతో 13 జిల్లాల్లో దెబ్బతిన్న పంటలు
### వ్యవసాయ శాఖ అధికారుల ప్రాథమిక అంచనా
### సమగ్ర సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం
### ఎకరానికి రూ.10 వేల చొప్పున రైతులకు పరిహారం



హైదరాబాద్, ఆగస్టు 29 : రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. జూన్, జూలై నెలల్లో రైతులు పంటలు సాగు చేయగా.. అవి ఇంకా నిలదొక్కుకోకముందే వానలు, వరదలకు కొట్టుకుపోతున్నాయి. ఇప్పటివరకు 13 జిల్లాల పరిధిలో సుమారు 2 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఒక్క కామారెడ్డి జిల్లాలోనే ఏకంగా 93,925 ఎకరాల్లో పంట నష్టం సంభవించినట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. వాస్తవానికి జూన్, జూలై నెలల్లో కాస్త వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.. ఆగస్టులో మాత్రం వర్షాలు దంచి కొడుతున్నాయి. నైరుతి రుతుపవనాలు ఆగస్టులో రాష్ట్రవ్యాప్తంగా బలంగా విస్తరించడంతో.. కరువు తీరా వర్షాలు పడ్డాయని తొలివారంలో రైతులు సంతోషపడ్డారు. కానీ, ఇప్పుడు కురుస్తున్న భారీ వర్షాలకు వారు బెంబేలెత్తిపోతున్నారు. రెండు రోజుల క్రితం కామారెడ్డి జిల్లాలో కురిసిన వర్షంతో అంతా అతలాకుతలం అయింది. ఊహించని విపత్తుతో భారీగా నష్టం జరిగింది. చెరువు కట్టలు తెగడం, రోడ్లు కొట్టుకుపోవడంతోపాటు కొన్ని పంటలు నామరూపాల్లేకుండా పోయాయి. మొత్తం 61,193 మంది రైతులకు ఈ నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ ప్రాథమిక సర్వేలో తేలింది. కాగా, నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 41,098 ఎకరాల్లో,

## డిజిటల్ అరెస్టు పేరుతో రూ.72 లక్షలకు టోకరా!

### వృద్ధుడి నుంచి కాజేసిన సైబర్ కేటుగాళ్లు



హైదరాబాద్, ఆగస్టు 29 :

'మీపై మనీ లాండరింగ్ కేసులు నమోదయ్యాయి. సుప్రీంకోర్టులో విచారణకు హాజరుకావాలి. మిమ్మల్ని డిజిటల్ అరెస్టు చేస్తున్నాం' అంటూ 82 ఏళ్ల వృద్ధుడిని బెదిరించిన సైబర్ కేటుగాళ్లు నిండా ముంచేశారు.. ఆయన బ్యాంకు ఖాతాల నుంచి ఏకంగా రూ.72 లక్షలు కాజేశారు.. చివరకు మోసపోయానని గ్రహించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీసీపీ ధార కవిత వివరాల మేరకు.. బంజారాహిల్స్‌కు చెందిన వృద్ధుడికి ఇటీవల గుర్తు తెలియని నంబర్ నుంచి వాట్సాప్ కాల్ వచ్చింది.

## ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

### కుమారుడిని గణేశ్ మండపంలో నిద్రపొమ్మని చెప్పి ప్రియుడిని పిలిచి ఘాతుకం
### గొంతు నులిమి, డంబెల్‌తో మోది హత్య
### హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో ఘటన



## ఘోష్ కమిషన్ నివేదికపై సభలో చర్చిస్తాం: పొన్నం



కరీంనగర్, ఆగస్టు 29: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్లక్ష్యం చూపడంతో తప్పిదాలు జరిగాయని ఘోష్ కమిషన్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొందని, నివేదికపై శాసనసభలో చర్చిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఘోష్ కమిషన్ నివేదికపై సభలో బీఆర్ఎస్ నాయకులు తమ వాదనలు వినిపించాలన్నారు. కాళేశ్వరంపైకోర్టుకు వెళ్లి అరెస్టు కాకుండా అడ్డుకోవడం, ఇతర ప్రయత్నాలు జరుగుతున్నాయంటే వారు ఎటువంటి ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్నారో అర్థమవుతోందన్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ నాయకులను తప్పించేందుకే బీజేపీ సీబీఐ విచారణ కోరుతోందని ఆయన ఆరోపించారు.

## గోదావరి ఉగ్రరూపం..

**బాసర ఆగస్టు 29 :**

బంగాళాఖాతంలో ఉప్పరితల ద్రోణి ప్రభావంతో రెండు రోజులు భారీగా కురిసిన వర్షాలతో బాసర వద్ద గోదావరి నది ఉగ్రరూపం ప్రదర్శిస్తుంది. ఎగువన మహారాష్ట్రలో సైతం భారీగా కురిసిన వర్షాలకు గోదావరి వరద నీరు వచ్చి భారీగా చేరుతుంది. గోదావరి ఒకటవ ఘాట్ నుండి ఎండవ ఘాట్ వరకు నిర్మించిన మెట్ల వరకు వరద నీరు ప్రవహిస్తుండడం మొదటిసారి అని స్థానికులు అధికారులు పేర్కొన్నారుగోదావరి నది వద్దకు పోలీసులు , రెవెన్యూ అధికారులుఎవరిని అనుమతించడం లేదు. గోదావరి నది వరద ప్రవాహాన్ని తిలకించేందుకు భారీగా పర్యాటకులు తరలివస్తున్నారు. ఆలయం నుండి గోదావరి నదికి వెళ్ళు మార్గం పూర్తిగా నీటితో నిండిపోవడంతో నదికి వెళ్ళు మార్గంలోని ప్రైవేట్ లాడ్జ్ అపార్ట్ మెంట్ ఇండ్లలోకి నీరు వచ్చి చేరింది. పోలీసులు స్థానికులు వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రైవేట్ లాడ్జిలోని కార్లను నీటిలో తరలిపోకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## సుప్రీం న్యాయమూర్తులుగా జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీ ప్రమాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 29: సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమితులైన జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ విపుల్ పంచోలీ శుక్రవారం ప్రమాణం చేశారు. సీజేఐ జస్టిస్ గవాయ్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. దాంతో సుప్రీంకోర్టు తన పూర్తి బలం 34 మందికి చేరుకుంది. ఈ నెల 27న వారిద్దరి నియామకాన్ని కేంద్రం ఖరారు చేసింది. జస్టిస్ పంచోలీ సీనియారిటీ ప్రకారం 2031 అక్టోబరు 3 సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అవుతారు. 2033 మే 27 వరకు సీజేఐగా కొనసాగుతారు.



# 2లక్షల ఎకరాల్లో పంట నష్టం..!

సిద్ధిపేట జిల్లాలో 7 వేల ఎకరాల్లో, నిర్మల్ జిల్లాలో 12,283 ఎకరాల్లో, ఖమ్మం జిల్లాలో సుమారు 1500 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. దీంతోపాటు మెదక్, సంగారెడ్డి, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జగిత్యాల, కరీంనగర్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కూడా పంటలు దెబ్బతిన్నాయి. ఈ 13 జిల్లాల్లో కలిపి సుమారు 2 లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ నష్టం ఇంకా పెరిగే అవకాశాలున్నట్లు కూడా చెబుతున్నారు. అయితే క్షేత్రస్థాయిలో సమగ్రంగా సర్వే చేయాల్సి ఉంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఆదేశాలు కూడా జారీ చేసింది. వ్యవసాయ, రెవెన్యూ శాఖతోపాటు అనుబంధ శాఖల అధికారులు సర్వే నిర్వహించాలని, పంట నష్టంపై సమగ్ర సమాచారం సేకరించాలని పేర్కొంది. అయితే 33 శాతం కంటే ఎక్కువ పంట నష్టం జరిగితేనే నష్ట పరిహారం చెల్లించే అవకాశాలున్నాయి. గతంలో కూడా ఇదే నిబంధన పాటించారు.

ఎకరానికి రూ.10 వేల పంట నష్టం..

ప్రస్తుతం రాష్ట్రంలో పంటల బీమా పథకమేదీ అమలులో లేదు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు నష్టపరిహారం చెల్లిస్తూ వస్తోంది. అదేక్రమంలో ఇప్పుడు కూడా ఎకరానికి రూ.10 వేల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించనుంది. ప్రస్తుతం ఉన్న ప్రాథమిక సమాచారం ప్రకారం 2 లక్షల ఎకరాలకు నష్టపరిహారం చెల్లించటానికి రూ. 200 కోట్ల నిధులు అవసరమవుతాయి. కాగా, రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలతో జరిగిన పంట నష్టంపై సమగ్ర నివేదిక తయారు చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టినందున.. అధికారులు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పర్యటించాలని అన్నారు. శుక్రవారం వరద ప్రభావిత ప్రాంతాల జిల్లా కలెక్టర్లతో తుమ్మల మాట్లాడారు. గోదావరి వరద ప్రవాహ ఉధృతి పెరగడంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లను అప్రమత్తం చేశారు. జిల్లాలలోని రిజర్వాయర్లు, నీటి ప్రాజెక్టులపై ఆరా తీశారు. వరద ఉధృతి పెరిగి వాగులు, కల్వర్టుల దగ్గర నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉందని, దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

హైదరాబాద్, ఆగస్టు 29 :

వివాహేతర సంబంధాల వ్యవహారం మరో ప్రాణం తీసింది. ఓ మహిళ ప్రియుడితో కలిసి భర్తను గొంతు నులిమి, డంబెల్‌తో తలపై బాది హత్య చేసింది. ఎవరితోనో గొడవపడి వచ్చి పడుకున్నాడని.. నిద్రలోనే చనిపోయాడని నాటకం ఆడింది. కానీ పోలీసుల విచారణలో దొరికిపోయింది. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో గురువారం రాత్రి ఈ దారుణం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం మాదారం గ్రామానికి చెందిన జల్లెల శేఖర్ (40)కు రంగారెడ్డి జిల్లా వెల్దండ మండలం కుప్పగుండ్లకు చెందిన చిట్టి (33)తో 2009లో వివాహం జరిగింది. వారికి కూతురు(14), కుమారుడు(12) ఉన్నారు. బతుకుదెరువు కోసం వారు సరూర్‌నగర్‌లోని కోదండరామ్‌నగర్‌కు వలసవచ్చారు. శేఖర్ కారు డ్రైవర్‌గా పనిచేస్తుండగా.. చిట్టి వస్త్రాల దుకాణంలో పనిచేస్తోంది. వారి కుమార్తె ప్రభుత్వ హాస్టల్‌లో ఉండగా, కుమారుడు తల్లిదండ్రుల ఉంటూ స్థానిక పాఠశాలలో చదువుతున్నాడు.

వివాహేతర సంబంధం, గొడవలతో..

చిట్టికి స్థానికంగా ఉండే హరీశ్ అనే యువకుడితో పరిచయం ఏర్పడి, వివాహేతర సంబంధానికి దారితీసింది. అయితే భార్య ప్రవర్తనలో మార్పురావడం, నగలు, ఇతర వస్తువులు కొనుగోలు చేస్తుండటంతో శేఖర్‌కు అనుమానం వచ్చి నిలదీశాడు. ఈ క్రమంలో భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో భర్త అడ్డుతొలగించుకోవాలని చిట్టి ప్రణాళిక వేసింది. గురువారం రాత్రి కుమారుడిని గణేశ్ మండపం వద్ద స్నేహితులతో కలసి నిద్రపొమ్మని పంపింది. అర్ధరాత్రి తర్వాత ప్రియుడు హరీశ్‌ను ఇంటికి పిలిచింది. ఇద్దరూ కలసి నిద్రపోతున్న శేఖర్‌ను గొంతు నులిమి చంపారు. చనిపోయాడో లేదోనన్న అనుమానంతో ఇంట్లో ఉన్న డంబెల్‌తో అతడి తలపై మోదారు. తర్వాత హరీశ్ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఉదయమే చిట్టి డయల్ 100కు ఫోన్ చేసింది. తన భర్త రాత్రి ఎవరితోనో గొడవపడి వచ్చి నిద్రపోయాడని, ఉదయం చూస్తే చనిపోయి ఉన్నాడని చెప్పింది. పోలీసులు ఘటనా స్థలంలో పరిస్థితిని పరిశీలించి, చిట్టి తీరుపై అనుమానంతో అదుపులోకి తీసుకొని విచారించారు. ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసినట్టు ఆమె బయటపెట్టడంతో ఆ ఇద్దరిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేపట్టారు.

మామను హతమార్చిన కోడలికి జీవితఖైదు

సహకరించిన ప్రియుడికీ అదే శిక్ష .. నల్లగొండ మహిళా కోర్టు తీర్పు

నల్లగొండ క్రైం, ఆగస్టు 29 : మామను హతమార్చిన కేసులో కోడలితో పాటు ఆమె ప్రియుడికి జీవిత ఖైదు, జరిమానా విధిస్తూ నల్లగొండ నాలుగో అదనపు జిల్లా-సెషన్స్ కోర్టు, మహిళా కోర్టు జడ్జి కవిత శుక్రవారం తీర్పు వెలువరించారు. ఈ కేసు వివరాలను ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మీడియాకు వివరించారు. నకిరేకల్ మండలంలోని పాలెం గ్రామానికి చెందిన బొబ్బిలి పద్మకు అదే గ్రామానికి చెందిన ఆవుల వేణుతో ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది. 2017 ఆగస్టు 3న పొలానికి వెళ్లిన మామ భిక్షమయ్య భోజనం చేసేందుకు ఇంటికి వచ్చాడు. అదే సమయంలో ఇంట్లో ఉన్న కోడలు పద్మ, ఆమె ప్రియుడు వేణును చూసి తన కుమారుడు లింగయ్యకు చెబుతానని హెచ్చరించాడు. దీంతో తమ విషయం బయటపడుతుందని భయపడి ఇద్దరూ కలిసి భిక్షమయ్యను హత్య చేశారు. మద్యం మత్తులో కిందపడి బలమైన గాయమవడంతో చనిపోయాడని భర్తకు తెలిపింది. అయితే కొట్టి, హత్య చేసినట్లు పోస్టుమార్టం నివేదిక రావడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో హత్యచేసినట్లు నిందితులు కూడా అంగీకరించారు. ముద్దాయిలకు జీవితఖైదుతోపాటు, రూ.4వేల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది.

# గ్రామపంచాయతీలను ఆకస్మిక తనిఖీలు చేస్తాను

**గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి**

**ప్రతి గ్రామంలో శుభ్రత మంచినీటి సౌకర్యం అందుబాటులో ఉండాలి**

**బోర్లు నీటి ట్యాంకులు శుభ్రపరచి క్లోరినేషన్ చేయించాలి**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూలు ఆగస్టు 29 (అక్షరం న్యూస్)**

గ్రామాల్లో పారిశుధ్య పనులు, మంచినీటి సౌకర్యం, ప్రజలకు వచ్చే సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు, మలేరియా నివారణా చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ఆదేశించారు.

భారీ వర్షాలు, త్రాగునీటి నిర్వహణ,మొక్కల పెంపకం, వన మహోత్సవం,గ్రామ పంచాయతి, ఆర్థిక నిర్వాహణ,ఇందిరమ్మ ఇండ్లు ప్రోగ్రెస్ రిపోర్ట్,గ్రామ పంచాయతిల 2వ సాధారణ ఎన్నికలు ముందస్తు ఏర్పాట్ల పై డివిజనల్ పంచాయతి అధికారులు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతి అధికారులు, గ్రామ పంచాయతిల కార్యదర్శులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.గ్రామాల్లో పారిశుధ్య పనులు, మంచినీటి సౌకర్యం, ప్రజలకు వచ్చే సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు, మలేరియా నివారణా చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో అత్యంత జవాబుదారీతనంగా పనిచేయవలసిన బాధ్యత ప్రతి పంచాయతీ కార్యదర్శుల పైనే ఉందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో శుభ్రతా కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించడంతో పాటు, డ్రైనేజీ వ్యవస్థను శుభ్రపరచి చెత్తను సక్రమంగా పారవేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, బోర్లు, నీటి ట్యాంకులు శుభ్రపరచి క్లోరినేషన్ చేయాలని సూచించారు. మలేరియా నివారణ చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దోమల పెంపకం జరగకుండా నీటి నిల్వలను తొలగించడం, గ్రామాల్లో ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి చర్యలు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ముఖ్యంగా గ్రామాల్లో కూలిపోయే స్థితిలో ఉండే ఇండ్లను గుర్తించి అలాంటి ఇండ్లలో ఎవరిని నివాసము ఉండకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. వారిని గ్రామంలోని గ్రామపంచాయతీ భవనంలో లేదా పాఠశాలలో ఏదైనా ఇతర ప్రదేశాల్లో తరలించాలని ఎక్కడ జిల్లాలో ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా పంచాయతీ కార్యదర్శులు సమర్థవంతంగా తమ విధులను నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా గ్రామాల్లోని చెరువులను నిత్యం పరిశీలిస్తుండాలన్నారు. భారీ వర్షాల సమయంలో జంతువుల సంరక్షణ కూడా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. వర్షాలు తగ్గిన తర్వాత గ్రామాల్లో విష జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని, అందుకు అనుగుణంగా




గ్రామాల్లో పకడ్బందీగా పరిశుద్ధ కార్యక్రమాలు ప్రతినిత్యం నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉదయం చేపట్టనున్న శానిటేషన్ పనులను విధిగా యాప్ లో తప్పనిసరిగా నమోదు కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

రానున్న పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లను పంచాయతీ కార్యదర్శులు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కావలసిన అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లను పక్కాగా ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామపంచాయతీలను ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందుబాటులో లేకుంటే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా గ్రామపంచాయతీల్లో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను విరివిగా నిర్వహించాలని గ్రామాల్లో అవసరమైన మొక్కల పెంపకాలను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమం ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. గ్రామపంచాయతీల ఆదాయ వనరులపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన టాక్సీ వసూల్ చేపట్టాలని కలెక్టర్ సూచించారు.గ్రామాల్లో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేసేలా కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# తాను పుట్టి పెరిగిన ఊరికి మంచి వైభవం తీసుకురావాలనే లక్ష్యంతో పని చేస్తా.



## రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.

**వనపర్తి ఆగస్టు 29 (అక్షరం న్యూస్)**

తాను పుట్టి పెరిగిన ఊరికి మంచి వైభవం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో పెద్ద దగడ గ్రామ పంచాయతీలోని పురాతన దేవాలయం శ్రీ తిరుమల నాథ స్వామి దేవాలయ నిర్మాణానికి రూ. ఒక కోటి, మల్టీలేవల్ కల్చరల్ ఆడిటోరియం నిర్మాణానికి రూ. 3.00 కోట్లు మంజూరు చేసినట్లు రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.శుక్రవారం మంత్రి వనపర్తి జిల్లా పానగల్, చిన్నంబావి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వంత గ్రామం అయిన పెద్ద దగడలో పురాతన రాజుల కాలం నాటి శ్రీ తిరుమల నాథ స్వామి దేవాలయ అభివృద్ధికి 4.00 కోట్లు మంజూరు చేసిన ఉత్తర్వు కాపీలను దేవాలయ కమిటీకి అప్పగించారు. గ్రామంలో వివాహాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు మల్టీలేవల్ కల్చరల్ ఆడిటోరియం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నెలరోజుల్లో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించి ఆరు నెలల్లో ప్రారంభోత్సవం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

కొల్లాపూర్ నియోజకవర్గంలో రోడ్లు బాగు చేయించడం, డబుల్ రోడ్లు వేయడానికి రూ.200 కోట్లు మంజూరు చేయించుకోవడం జరిగిందని, అందులో భాగంగ చిన్నంబావి మండలములో సైతం అన్ని రోడ్లు వేయించడం జరుగుతుందని తెలియజేశారు. అంతకు ముందు మంత్రి స్వామి వారిని దర్శించుకోగా దేవాలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు రాని వారికి ప్రత్యేకంగా అదనంగా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయించుకొని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



డిజిటల్ అరెస్టు పేరుతో రూ.72 లక్షలకు

# టోకరా!

ముంబై క్రైం బ్రాంచ్ పోలీసునంటూ ఓ వ్యక్తి పరిచయం చేసుకుని.. బాధితుడి వ్యక్తిగత వివరాలన్నీ చెప్పి నమ్మించాడు. 'మీరు ఆధార్ కార్డు దుర్వినియోగం చేశారు. మీపై మనీలాండరింగ్ కేసులు నమోదయ్యాయి. రేపు మీ బ్యాంకు ఖాతాల్ని స్తంభింపజేస్తాం. మిమ్మల్ని డిజిటల్ అరెస్టు చేయమని సుప్రీంకోర్టు ఆదేశించింది. రేపు సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుంది.. మీరు తప్పకుండా వర్చువల్‌గా హాజరుకావాలి' అని బెదిరించాడు.

మరుసటి రోజు వీడియో కాల్ చేసిన నేరగాళ్లు.. సినిమాల్లోలాగా సుప్రీంకోర్టు సెటప్ వేసి నకిలీ జడ్జితో ప్రశ్నలు అడిగించారు. బాధితుడు ఇదంతా నిజమేనని నమ్మాడు. ఈ నేపథ్యంలోనే అతని ఖాతాల్లోని డబ్బును తాము చెప్పిన ఆర్బీఐ ఖాతాల్లోకి పంపాలని చెప్పారు. ఏ తప్పు చేయలేదని తేలితే వెంటనే ఆయా ఖాతాలకు డబ్బులు తిరిగి బదిలీ చేస్తామన్నారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన విషయమని ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. దీంతో బాధితుడు పది రోజుల పాటు తన బ్యాంకు ఖాతాల్లోని రూ.72 లక్షలను వారు చెప్పిన ఖాతాలకు బదిలీ చేశాడు. అయితే ఆ తర్వాత నుంచి వారి ఫోన్ నంబర్లు కలవకపోవడం.. ఇటీవల ఓ దినపత్రికలో వచ్చిన నకిలీ డిజిటల్ అరెస్టు వార్త చూసి ఇదంతా మోసమని బాధితుడు తెలుసుకున్నాడు. వెంటనే సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## అమెరికా మాదిరి సరిహద్దు గోడ కడతారా

న్యూఢిల్లీ, ఆగస్టు 29: అక్రమ వలసదారులను నిరోధించడానికి అమెరికాలో మాదిరిగా సరిహద్దుల్లో గోడ నిర్మిస్తారా అని కేంద్ర ప్రభుత్వాన్ని శుక్రవారం సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ముఖ్యంగా బంగ్లాదేశ్ నుంచి వచ్చిన వారిని తిప్పి పంపించడానికి అనుసరిస్తున్న ప్రామాణిక నిర్వహణ విధానం (ఎస్‌ఓపీ) ఏమిటని అడిగింది. వీటిపై సమాధానాలు ఇవ్వాలని ఆదేశించింది. బెంగాలీ మాట్లాడుతున్న వలస కార్మికులను బంగ్లాదేశీయులు అన్న అనుమానంతో పలు చోట్ల అదుపులోకి తీసుకోవడాన్ని సవాలు చేస్తూ పశ్చిమ బెంగాల్ వలసదార్ల సంక్షేమ బోర్డు దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం విచారణ ప్రారంభించింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ ఇలాంటి విషయాల్లో అసలైన బాధితులు వేసిన పిటిషన్లను స్వీకరించాలే తప్ప సంస్థలు, సంఘాలు వేసినవి కావని అన్నారు. కొన్ని సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు కూడా ఉందని, కొన్ని ప్రభుత్వాలు అక్రమ వలసదార్ల కారణంగా మనుగడ సాగిస్తున్నాయని తెలిపారు.

## ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 29 (అక్షరం న్యూస్)**

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల దృశ్య ముసాయిదా ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి కలెక్టర్ ఓటరు జాబితా తయారీ, ప్రచురణ, పోలింగ్ స్టేషన్ల వద్ద జాబితా ప్రచురణ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల్లో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 471 పంచాయతీలలో మొత్తం 6,69,024 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 3,25,033, మహిళలు 3,43,967 మంది కాగా 24 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. 4168 వార్డులకు గాను 4242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈనెల 30వ తేదీ వరకు మండల స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఆగస్టు 30 సాయంత్రం లోపు ఓటర్ల జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా మండల కార్యాలయాల్లో తెలియజేయాలని ఆయన తెలిపారు. అభ్యంతరాల సవరణ అనంతరం సెప్టెంబర్ రెండున తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇది ఓటర్ల జాబితా వార్డుల ప్రకారం ప్రదర్శించబడతాయని ఆయన తెలిపారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ కేంద్రాలలో కల్పించవలసిన మౌలిక వసతులు లేదా సమస్యల పరిష్కారాలను తమ దృష్టికి తేవడం ద్వారా అన్ని సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్, బాల ప్రసాద్, భారతీయ రాష్ట్ర సమితి రేగా కాంతారావు, సిపిఐ ఎస్ శ్రీనివాస్, సిపిఎం ఏ సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ నరేందర్, నోములబాలు, ఆమ్ ఆద్మీ పార్టీ ఏ రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వానలే వానలు..

తెలంగాణ రాష్ట్రానికి వర్షం ముప్పు తొలగిపోలేదు. మూడు జిల్లాల్లో భారీ వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నైరుతి వైపు ఉపరితల ఆవర్తనం కారణంగా బంగాళాఖాతం, అరేబియా సముద్రం నుంచి వచ్చే తేమ గాలులు వల్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. దీనివల్ల కామారెడ మెదక సిద్ధిపేట జిల్లాలలో అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది.మధ్య ఛత్తీస్‌గఢ్ లో ఉన్న అల్పపీడనం కూడా ఈ వర్షాలకు దోహదం పడనుంది. సముద్ర ఉపరితలంలోని 8 కి.మీ సర్క్యులేషన్ వల్ల బంగాళాఖాతం, అరేబియా సముద్రం నుంచి వచ్చే తేమ గాలులు తెలంగాణ మీద కలిసి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గత 24-48 గంటల్లో కామారెడ్డిలో 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదైంది. కామారెడ్డిలో 60 సెం.మీ., సిద్ధిపేటలో 20 సెం.మీ. కంటే ఎక్కువ, మెదక్ లో 30 సెం.మీ. వరకు వర్షపాతం నమోదైంది.



# కాళేశ్వరం కూలిందంటూ బురద రాజకీయాలు సిగ్గుచేటు

## – ఎల్లంపల్లి సీఎం పర్యటనపై బీఆర్ఎస్ నేత హరీష్ రెడ్డి విమర్శలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టు పర్యటన వెనుక కుట్ర దాగి ఉందని రామగుండం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మార్కండేయ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల తదితర జిల్లాల్లో వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పుడు, ముఖ్యమంత్రి వీరి సమస్యలను పరిష్కరించకుండా ఎల్లంపల్లికి రావడం వెనుక ఉద్దేశపూర్వక రాజకీయ కుట్ర ఉందని వారు ఆరోపించారు.వరద బాధితులను పరామర్శించాల్సిన ముఖ్యమంత్రి, ఇక్కడికి వచ్చి గోదావరికి హారతి పెట్టి, మాజీ సీఎం కేసీఆర్, హరీష్‌రావుపై ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఇది బురద రాజకీయాలకు తార్కాణం" అని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో గోదావరి సజీవనది ఉండేదని.. ఇప్పుడు ఓ ఎడారిలా తయారిందని ఆవేదన వ్యక్తం చేశారు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఎల్లంపల్లి ఆధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు నిర్మించబడ్డాయి. గోదావరి 365 రోజులు నీటితో నిండిపోయిందని..కానీ ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో నది ఎడారిలా మారి, రైతులు నీటి కోసం అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రుణమాఫీ 40 శాతం మాత్రమే అమలు జరిగిందని.. రైతు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో భూగర్భజలాలు పెరిగి మూడు పంటలు పండించే స్థితి ఏర్పడిందని.. రైతుల అకౌంట్లలో సమయానికి డబ్బులు జమ అయ్యేవని అన్నారు. కానీ ఇప్పుడు రైతులు అప్పుల పాలై ఆత్మహత్యల దారిలో నెట్టబడుతున్నారనీ అన్నారు. "కాళేశ్వరం కూలిపోతుంది, మరమ్మత్తులు చేయలేమని ముఖ్యమంత్రి చెప్పడం సిగ్గుచేటని.. గోదావరి నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు తరలిస్తానని ఆయన చెప్పడం తెలంగాణను మోసం చేయడమే అని అన్నారు. సీఎం పదవిలో ఉండి చిల్లర భాష వాడటం తగదని. కేసీఆర్ గురించి తక్కువగా మాట్లాడితే ఊరుకోబోము" అని హెచ్చరించారు. కాళేశ్వరం వ్యయం 85 వేల కోట్లు మాత్రమే. లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు అజ్ఞానంనకు నిదర్శనం అని అన్నారు. వరదలు, రైతుల ఆత్మహత్యలు, గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై సమీక్ష చేయకుండా కేసీఆర్‌ను తిట్టడమే ఆయన పని అయింది" అని తెలిపారు.

కాంగ్రెస్ నాయకులకు హెలికాప్టర్ పిచ్చి పట్టిందని.. తుమ్మీనా దగ్గిన హెలికాప్టర్లలో తిరుగుతూ.. ప్రారంభోత్సవాలకు తిరగడమే పనిగా పెట్టుకున్నారు.వరద బాధితులను పరామర్శించిన దాఖలాలు లేవు. రైతుల సమస్యలు, ప్రజల కష్టాలు వారికి కనబడవు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పై అవాకులు చేవా కులు మానుకోవాలని.. రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో రైతాంగం కాంగ్రెస్‌కు తగిన పాఠం చెప్పడానికి సిద్ధంగా ఉందని ఆయన హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మత్తులు చేసి సాగునీరు%-%తాగునీరు సమస్యలను తక్షణమే పరిష్కరించాలి, రైతుల సంక్షేమాన్ని పునరుద్ధరించాలి అని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిల్లర ప్రవర్తనను మానుకొని, ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం తధ్యమని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, కోఆప్షన్ మెంబర్ తస్లీమ్ భాను- జహీద్ పాషా, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, పరుశ స్వాతి, మేకల రామస్వామి, బోట్ల పోషం, అల్లి గణేష్, పొన్నం రాజయ్య, కొండ సురేష్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, ములుగురి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# 6 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభం





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

త్వరలోనే రామగుండం నగర%-% విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. సుమారు రూ 6 కోట్ల 16 లక్షల 50 వేల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శుక్రవారం ఆయన వేర్వేరుగా శంకుస్థాపన చేశారు. (ట్రాన్స్ ఫర్ డ్యూటీ నిధులు రూ 1. 59 కోట్ల అంచనా వ్యయంతో రమేష్ నగర్, జవహర్ నగర్, ద్వారక నగర్, ఎన్ టి ఆర్ నగర్ , కాకతీయ నగర్, గణేష్ నగర్ లలో చేపట్టనున్న యు జి డి నిర్మాణపనులకు అడ్డగు%-%ట పల్లిలో, రూ 1.97 కోట్ల అంచనా వ్యయంతో ఇందిరమ్మ కాలనీ , అన్నపూర్ణ కాలనీ , కృష్ణా నగర్ , శ్రీ నగర్ కాలనీ , మల్యాపూర్ , ప్రశాంత్ నగర్లలో నిర్మించనున్న యు జి డి పనులకు అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ( అన్నపూర్ణ కాలనీ ) లో , టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ 2. 60 కోట్లతో నిర్మించనున్న పళ్ల మార్కెట్ కు గాంధీ నగర్ గోశాల వెనుక ఖాళీ స్థలంలో శిలా ఫలకం ఆవిష్కరించి శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికులతో నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ రామగుండం నగరంలో సుమారు 230 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ రూపుదిద్దుకోబోతుందని అన్నారు. రామగుండం ఐ టి ఐ ని అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ గా అప్ గ్రేడ్ చేసి అత్యాధునిక కోర్సులను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు . సింగరేణి వైద్య కళాశాల కు అనుబంధంగా నర్సింగ్ కళాశాల , పారా మెడికల్ కళాశాల ఏర్పాటుచేస్తున్నామని అన్నారు . యూనివర్సిటీ పి జి సెంటర్ లో ఎం బి ఎ , ఎం సి ఎ కోర్సుల కొరకు కొత్త భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సార్వజనీన ఆసుపత్రి కి సుమారు రూ 200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో కొత్త భవనాలు నిర్మాణమవుతున్నాయని అన్నారు. హృద్రోగం తో సహా అన్ని రకాల అత్యవసర వైద్య సేవలు ఇక్కడే అందేలా స్పెషలిస్ట్ వైద్యులతో పాటు అత్యాధునిక వైద్య యంత్రాలను కూడా ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. సుమారు రూ 60 కోట్ల అంచనా వ్యయంతో యంత్రాలను అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. ఎన్ టి పి సి ఆధ్వర్యంలో రూ 55 వేల కోట్ల అంచనా వ్యయంతో 3 %ఇ% 800 మె. వా విద్యుత్ ప్రాజెక్ట్ తో పాటు మూత పడిన బి పవర్ హౌస్ స్థానంలో కొత్త 800 మె వా . విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు కానుందని తెలిపారు . అలాగే మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ లో కూడా 500 మె వా హైడల్ ప్రాజెక్ట్ కూడా పి పి పి ప్రాతిపదికన సింగరేణి సంస్థ సహకారంతో ఏర్పాటు కానుందని అన్నారు . గురువారం ఏరియల్ సర్వే కు విచ్చేసిన ముఖ్యమంత్రి ఈ మేరకు మరో మారు కూడా హామీ ఇచ్చారని అన్నారు. కొత్త పరిశ్రమల ఏర్పాటుతో స్థానికుల ఎక్కడికి వలస వెళ్లవలసిన అవసరం లేకుండా ఇంకా వేలాది మంది బయట నుండి వచ్చి ఇక్కడ స్థిర పడేలా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. రామగుండం నగరంలో ప్రతి వీధికి యు జి డి సౌకర్యం కల్పించడానికి అంచనాలు తయారు చేయించి దశల వారీగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మొదటి దశలో రూ 13 కోట్ల 30 లక్షల వ్యయంతో అంచనాలు రూపొందించి ఏడు ప్యాకేజిల కింద పనులు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. అలాగే కూరగాయల మార్కెట్ ను రూ 4.00 కోట్లతో ఆధునీకరిస్తుండడంతో పాటు గాంధీ నగర్ గోశాల వెనుక 60 గదులతో హోల్ సేల్ పళ్ళ మార్కెట్ నిర్మిస్తున్నామని అన్నారు. అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను కూడా తమ ప్రభుత్వం అమలు పరుస్తున్నదని అన్నారు. ప్రతి స్వశక్తి మహిళను మహిళాను కోటీశ్వరురాలు చేయాలన్న తలంపుతో మహిళా సంఘాలకే ఆర్ టి సి బస్సులు , సోలార్ ప్లాంట్ లు , పెట్రోల్ బంక్ లు సబ్సిడీ రుణాలు ఇప్పించి ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 900 ఇందిరమ్మ ఇల్లు కేటాయించగా మరో 3500 లబ్ధిదారులకు ఏడాదిలోగా అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉచిత బస్సు , ఉచిత విద్యుత్ , సబ్సిడీ గ్యాస్ , సన్న బియ్యం%-% , అర్హులందరికీ రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు . రామగుండం నగరంలో సింగరేణి స్థలాల్లో నివసిస్తున్న సుమారు 7 వేల మందికి కొత్తగా పట్టాలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రామగుండం నగర%-%లో జరుగుతున్న అభివృద్ధి వెనుక నగర పాలక సంస్థ కమిషనర్ తో పాటు అధికారుల సహకారం ఉన్నదని అన్నారు . ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి తో పాటు స్థానిక మంత్రి వర్యులు శ్రీధర్ బాబు , ఇతర మంత్రులు రామగుండం నగర అభివృద్ధికి అండగా నిలుస్తున్నారని అన్నారు.

అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ ఎం ఎల్ ఎ ఆదేశాల ప్రకారం రామగుండం నగరం లో సానిటేషన్ కు అత్యంత ప్రాధాన్యత నిస్తూ మురుగు నీటి కాలువల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. త్వరలోనే దాదాపుగా అన్ని వీధులకు యు జి డి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని అన్నారు. పనులన్నీ వేగంగా , నాణ్యతతో చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ శివానంద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , కొలిపాక సుజాత , ముస్తాఫా , పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, స్థానిక నాయకులు , నగర పాలక సంస్థ అధికారులు , మహిళలు , తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## – టీబీజీకేఎస్ నాయకుల ఆధ్వర్యంలో జీఎం లకు వినతిపత్రం అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 29 అక్షరం న్యూస్:**

సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించి వాస్తవ లాభాలు ప్రకటించి 35 శాతం లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆర్జీ–3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్, ఏపీఏ జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్జీ–3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగెల్లి సాంబయ్య మాట్లాడుతూ

సింగరేణి సంస్థ 2024–25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన వాస్తవ లాభాలు వెల్లడించడంతోపాటు 35 శాతం వాటా ప్రకటించి పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం అసాధారణ జాప్యం చేస్తున్నది. సింగరేణి సంస్థలో మునుపెన్నడూ లేని విధంగా రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయింది. సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి, కార్మికుల రక్షణ, సంస్థ ఆస్తులను కాపాడుతూ కొత్త బొగ్గు గనులను తీసుకురావడానికి కృషి చేయవలసిన బాధ్యతను విస్మరించింది. అందుకు విరుద్ధంగా అధికార పార్టీ ఎమ్మెల్యేల కార్యాలయాల వద్ద సింగరేణి అధికారులు పడిగాపులు కాస్తున్నారు. ఇది అత్యంత గర్హనీయమైన చర్య. ఇప్పటికైనా సంస్థ భవిష్యత్తును, కార్మికుల మనోభావాలను గమనించి నడుచుకోవాలని కోరుతున్నాం.కార్మికుల హక్కులను కాపాడటం, సాధించడంలో గుర్తింపు సంఘం ఏఐటియూసి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ ఘోరంగా విఫలమయ్యాయి. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న యాజమాన్యానికి వంత పాడుతూ కాలక్షేపం చేస్తున్నారని అన్నారు. తక్షణమే కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 2న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు మధ్యాహ్నం మూడు గంటలకు చేపడుతున్న ధర్నాకు యూనియన్ నాయకులు కార్యకర్తలు మరియు అదేవిధంగా కార్మికులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిళి సంపత్ రెడ్డి, సెంట్రల్ సెక్రటరీలు దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, ఈసంపల్లి రమేష్, కేశవరావు, శ్రీకాంత్ రావు, గట్టు శీను, ఎండి షరీఫ్,పిట్ సెక్రటరీలు వేముల రవిశంకర్, పుర్ణాకర్, వివి గౌడ్, దేవకొండ తిరుపతి, భోగం పుర్ణాకర్, సైసై సత్యనారాయణ, చిప్ప సురేష్, వీరగోని సంతోష్ గౌడ్, అల్లం తిరుపతి, కొప్పుల సురేష్, టి వెంకటేష్, గండి శ్రీనివాస్, బొద్దు వినయ్, మోటపోతుల ప్రదీప్, ముప్పిడి శంకరయ్య, కొలిపాక రాజయ్య, పెరక రమేష్, సందీప్, సంజీవ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మాతంగి కాలనీలో డ్రై డే... ఫ్రైడే

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 29 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం డ్రై డే ఫ్రైడే నిర్వహించి నిలువ ఉన్న నీటిని తొలగించారు . మాతంగి కాలనీ లో డ్రై డే ఫ్రై డే నిర్వహణ తీరును రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి పర్యవేక్షించారు. అనంతరం గోదావరిఖని బస్ స్టాండ్ అవరణలో ఉన్న మరుగు దొడ్డి అవరణ పరిశుభ్రం చేయించి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా సి ఓ లు ఊర్మిళ , శ్వేత , వార్డు అధికారులు , ఆర్ పి లు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా గణపతి వద్ద కుంకుమ పూజలు..



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -29(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామ ము లో బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద మహిళలు. అర్చకులు గోపి కృష్ణ ఆచార్య ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పసుపు కుంకుమ మంగళహారతులతో పూజలో పాల్గొన్నారు.అనంతరం ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చుకున్నారుభక్తులు విఘ్నాలు తొలగించి, శుభాలను పొందాలని కోరుకున్నారుప్రతి ఏటా నిర్వహించే కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొనడం, బజరంగ్ దళ్ యూత్ నిర్వాహకులు కూడా ఏర్పాట్లు చేసి కుంకుమ పూజ నిర్వహించినందుకు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని అర్చన పూజలో కూర్చున్న ఆడపడుచులు తమ అభిప్రాయం తెలిపారు. ప్రతి ఏటా నిర్వహించే విధంగా ఇలాగే కుంకుమ పూజ కార్యక్రమాన్ని, అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని మండప నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో మహిళలు యూత్ సభ్యులు పాల్గొన్నారు

# పాలకుర్తి మండల సమస్యలపై అధికారులకు బిజెపి వినతిపత్రం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

: మండల పరిధిలోని పలు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పాలకుర్తి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వో, ఎంపీడీవోలకు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని నాయకులు ఈ సందర్భంగా విమర్శించారు.మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి వెంటనే స్థానిక ఎన్నికలు జరపాలని వారు డిమాండ్ చేశారు. అభివృద్ధికి దూరమవుతున్న గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని, రైతులకు యూరియా కొరత సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. కొత్త పింఛన్లను అమలు చేయడంతో పాటు వికలాంగులకు ఆరువేల రూపాయలు, వృద్ధాప్య మరియు ఒంటరి మహిళలకు నాలుగువేల రూపాయల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.మిషన్ భగీరథ కారణంగా పాడైన సీసీ రోడ్లకు నిధులు కేటాయించి కొత్త రోడ్లు వేయించాలని, కౌలు రైతులకు సంవత్సరానికి పన్నెండువేల రూపాయలు ఇచ్చే వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని, ప్రతి మహిళకు నెలకు 2,500 రూపాయల 'మహాలక్ష్మి' పథకం అమలు చేయాలని బీజేపీ నాయకులు కోరారు. ఇదే విధంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అన్ని గ్రామాల్లో అమలు చేయాలని, రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసిన వారికి న్యాయం చేయాలని, అలాగే ఫ్రీ బస్సు పథకం కారణంగా ఇబ్బందులు పడుతున్న ఆటోడ్రైవర్లకు వాగ్దానం చేసిన 12 వేల రూపాయల సహాయం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు మెరుగు నరేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బొద్దు రామమల్లు, సీనియర్ నాయకులు మల్లేశం గౌడ్, తిరుపతి, కుమార్, రమన్న, సంతోష్, రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రభసగా మారిన సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ వార్షిక మహాసభ

-అవినీతి అక్రమాలు బయటపడతాయని ఆంగ్లంలో ముద్రించిన పాలకవర్గం

-నిరసన తెలుపుతూ బైఠాయించిన పౌర సంక్షేమ సమితి అధ్యక్షులు బియ్యం కార్ శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఆగస్టు 29 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ శుక్రవారం రోజున అధ్యక్షులు రాపల్లి లక్ష్మీనారాయణ అధ్యక్షతన పద్మశాలి కళ్యాణ భవనంలో అర్బన్ బ్యాంకు లో లావాదేవీలు పాలకవర్గం వారు గత 38 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా ఆంగ్లంలో ముద్రించడం వలన వార్షిక మహాసభ రభసగా మారిందని సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షులు అర్బన్ బ్యాంక్ సభ్యులు బియ్యం కార్ శ్రీనివాస్ ఆరోపించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అర్బన్ బ్యాంక్ సభ్యులకు దసరా సంస్థారాల కొరకు 2000 నుండి 6 వేల రూపాయల వరకు పెంచాలని, మొండి బాకీలు వసూలు చేయడానికి కోర్టులో కేసు వేసి ఇంటిని జప్తి చేస్తున్నారే తప్ప బాకీలు వసూలు చేయడం లేదని, ఎల్లారెడ్డిపేట బ్రాంచ్ కు 10 కోట్ల పైబడి రూపాయలు సిరిసిల్ల బ్రాంచ్ నుండి కేటాయిస్తే ఎల్లారెడ్డిపేట బ్రాంచ్ కు లాభాలు రావడం లేదని, పేదవానికి అప్పు ఇవ్వకుండా ఆర్థికంగా ఉన్న వారికే 50 లక్షల రూపాయలు ఇస్తున్నారని, అర్బన్ బ్యాంకులో ఎవరికి లోన్ ఇవ్వకుండా బ్యాంకు లోనే నిలువ ఉంచుతూ బ్యాంకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఇలా ఎన్నో విషయాలు ప్రశ్నించాలని అనుకుంటే అర్బన్ బ్యాంకు పాలకవర్గం అడ్డుకున్నారని మరియు సభ్యులకు ఇంగ్లీష్ రాదని ఆంగ్లంలో ముద్రించారని ఆరోపించారు. దీనిని ఖండిస్తూ మహాసభలో బైఠాయించి నిరసన తెలిపారు.

# పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డా. వాణిశ్రీ



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 29 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య విభాగంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. జిల్లా కొత్త జిల్లా వైద్య ఆరోగ్యాధికారిగా డాక్టర్ వాణిశ్రీ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రజా ఆరోగ్య %-% కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డా. బి. రవీందర్ నాయక్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.ఇప్పటి వరకు తాత్కాలిక %-%ఇన్‌చార్జ్%-% బాధ్యతలు నిర్వహిస్తున్న లిబిదా. అన్న ప్రసన్న కుమారి (%-%-%)లిబిను ఆ బాధ్యతల నుండి విముక్తి కల్పించారు. ఆమె వెంటనే తన వద్ద ఉన్న అన్ని బాధ్యతలను డా. వాణిశ్రీ కి అప్పగించి, హైదరాబాద్‌లోని డైరెక్టరేట్ ముందు హాజరుకావాలని ఆదేశించారు.డా. వాణిశ్రీ కొత్తగా జిల్లా ఆరోగ్యాధికారిగా బాధ్యతలు స్వీకరించి, పెద్దపల్లి జిల్లాలోని ఆరోగ్య కార్యకలాపాలను పర్యవేక్షించనున్నారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌తో పాటు సంబంధిత అధికారులందరికీ ఆదేశాల ప్రతులు పంపినట్లు అధికారిక వర్గాలు తెలుపాయి.

# ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది

**జనగామజిల్లా /రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 29:**
ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని, ఉపాధ్యాయుల చేతిలోనే భావి భారత పౌరుల బంగారు భవిష్యత్తు ఆధారపడి ఉందని..విధి నిర్వహణలో శ్రేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని రాష్ట్ర ఏపిటీఎఫ్ పూర్వ అధ్యక్షుడు ఎర్రంరెడ్డి నర్సింహా రెడ్డి అన్నారు. మండలంలోని మండేలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (సాంఘిక శాస్త్రం) పని చేస్తున్న కుర్రెముల యాదగిరి గౌడ్ పదవి విరమణ సందర్భాన్ని పురస్కరించుకొని మండేలగూడెంలో శుక్రవారం ముందస్తుగా జరిగిన వీడ్కోలు అభినందన సన్మానోత్సవ కార్యక్రమానికి గెజిటెడ్ ప్రదానోపాద్యాయుడు నాగవెల్లి రాజ్ పాల్ రెడ్డి అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫేడరేషన్ పూర్వ అధ్యక్షుడు ఎర్రంరెడ్డి నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ కుర్రెముల యాదగిరి గౌడ్ 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంతో పాటు అనేక సామాజిక సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పలువురి మన్ననలు పొందిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అనంతరం పలువురు పదవి విరమణ పొందనున్న కుర్రెముల యాదగిరి గౌడ్-మాదవి దంపతులను పూలమాలలు, శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు నల్లనాగుల రాజు, యండి.అంకుశావలి ఎంఇవో రఘునందన్ రెడ్డి, అయిలయ్య, విష్ణుమూర్తి, కన్న పరుశరాములు. భారత రవిందర్. రామ్మోహన్, బాల్నే నాగభూషణం. రామస్వామి, ఉత్తేపు ఉమారాణి సత్యనారయణ, ద్యాగల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు



# పేదల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వ పాలన

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**
**7 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ**
**కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, జిపి భవనం ప్రారంభం, పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూ లను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి**







**ఖమ్మం,ఆగస్టు 29(అక్షరం న్యూస్)**
పేదల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి శుక్రవారం కూసుమంచి మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించి, పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూస్, రెండు జతల సాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గతంలో ఉన్న బీటీ రోడ్డు గత సంవత్సరం వచ్చిన వరదలో కొట్టుకొని పోయిందని, కోటి 22 లక్షలతో పాలేరు పిడబ్ల్యుడి రోడ్డు నుంచి హత్య తండా వరకు బీటీ రోడ్డు మరమ్మతుల, పునరుద్ధరణకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. హత్యతండా గ్రామానికి లింక్ కెనాల్ తో కలుపుకొని సుమారు 249 కోట్లు మంజూరు చేసుకున్నామని అన్నారు. గతంలో వరదలకు దెబ్బతిన్న కాలువలు, రోడ్ల మరమ్మత్తు పనులు, అంతర్గత సీసీ రోడ్డు, పశు వైద్యశాల, త్రాగునీటి సరఫరా పనులు, లింక్ కెనాల్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. టెండర్ ప్రక్రియ త్వరగా ముగించి అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. మల్లాయిగూడెం నుంచి భగత్ వీడు వరకు 3 కోట్ల 30 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, 45 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సమస్యలు పరిష్కరించామని, ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత 3 కోట్ల 76 లక్షలు ఖర్చు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. లింగారంతండాలో 20 లక్షల రూపాయలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవనం నేడు ప్రారంభించామని అన్నారు. ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి లింగారం తండా వరకు కోటి 28 లక్షలతో రోడ్డు మంజూరు చేసామని, ఈ పనులు వర్షాకాలం ముగిసే నాటికి టెండర్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ గ్రామానికి 46 లక్షల అంతర్గత సిసి రోడ్లు అందించామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత లింగారాం తండా, గన్యా తండా వేరు వేరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ భవనానికి ప్రహరీ గోడ, అంగన్వాడీ భవనం త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. జీళ్ల చెరువు గ్రామంలో 2 కోట్ల 25 లక్షలతో నిర్మించనున్న ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు ఉన్న ఘాట్ రోడ్డు, 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. జీళ్ళ చెరువు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం డబుల్ లైన్ రోడ్డు, సైడ్ డ్రైయిన్లతో అద్భుతంగా తీర్చిదిద్దే దిశగా డిజైన్ చేశామని, ఈ రోడ్డు త్వరగా పూర్తి చేసి ఆలయానికి వచ్చే భక్తులకు ఉపయోగంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత ప్రజల దీవెనలతో పేదల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 7 లక్షల రేషన్ కార్డులు జారీ, రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ నిధుల జమ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు అందించామని, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు. పేదల సొంతింటి నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షలు ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 3500 పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, 4 విడతల్లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తు న్నామని, ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు విడుదల చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజులలో అర్హులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. సంక్షేమ హాస్టల్స్ లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జెస్ పెంచడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ లో మంచి వర్షాలు కురిసాయని, వర్షాకాలం చివరి దశకు చేరుకుంటున్న నేపథ్యంలో సెప్టెంబర్ నెల నుంచి మళ్ళీ అభివృద్ధి పనులలో వేగం పెంచాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.

20 లక్షల రూపాయలతో నూతన పంచాయతీ కార్యాలయం నిర్మించుకున్న లింగారంతండా గ్రామస్తులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజులలో కొత్తగా వచ్చే కార్యవర్గం గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి లింగారం తండ గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మంత్రి చొరవతో ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు వేగంగా పడుతున్నాయని , లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం కూసుమంచి మండలం జీళ్లచెరువు ఎం.పి.పి.ఎస్. పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో షూస్, రెండు జతల సాక్స్ లను మంత్రి పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డిప్యూటీ సిఈఓ నాగపద్మజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహశీల్దార్ రవికుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు సాధ్యమే

**డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు 29(అక్షరం న్యూస్)**
తల్లిదండ్రుల త్యాగాలు వృధా కాకుండా విద్యార్థులు చదువును అభ్యసించి,ఉన్నత స్థాయికి చేరాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన ఇంజనీరింగ్ బిఎస్సి మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ వి రామచంద్ర, జియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత విద్య కోసం ఇంటి నుండి దూరంగా పంపే సమయంలో అనేక అపోహలు కలిగి ఉంటారని, ఎలాంటి అపోహలు ఉంచకుండా విద్యార్థులను స్వేచ్ఛనిచ్చి చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు మంచి పేరు సంపాదించగలరని ఆయన సూచించారు.

ప్రతి సంవత్సరం ఇంజనీరింగ్ డే ను అందరం ఘనంగా నిర్వహిస్తామని మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పిస్తామన్నారు. కానీ ఆయన ఏ కళాశాల నుండి విద్యనభ్యసించారు, వారి యొక్క గురువులు గురించి ఎవరికీ తెలియదని ఆయన తెలిపారు.1861 లో కర్ణాటకలో జన్మించి ఇంజనీరింగ్ లో ప్రతిభ కనబరిచి దేశానికై గర్వకారణమైన అనేక ప్రాజెక్టులను రూపొందించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆధునిక సదుపాయాలు లేనప్పటికీ ఆయన కృషి, నిబద్ధతే నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ తాను విద్యనభ్యసించేటప్పుడు ఎటువంటి సదుపాయాలు లేవని కిలోమీటర్ల దూరం నడిచి విద్యనభ్యసించే వాళ్ళమని కానీ మంచి ఉపాధ్యాయులు, ల్యాబ్ సౌకర్యాలు ఉండటం వల్ల నైపుణ్యం సాధించి ఈ స్థాయికి చేరుకోగలిగామని ఆయన అనుభవాలు విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులు పుస్తకాలతో పాటు ప్రత్యక్ష అనుభవాల ద్వారా నైపుణ్యాన్ని సాధించాలని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఆయన తాను విద్యార్థి దశలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యూనివర్సిటీలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వసతి గృహాలు, ల్యాబ్లు ఆడిటోరియం మరియు క్రీడా మైదానం వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ మన జిల్లాలో స్థాపించడానికి గల కారణం జిల్లాలో కోల్ మైన్స్, హెవీ వాటర్ ప్లాంట్, వేడి నీటి గుంతలు వంటి జియోలాజికల్ వైవిధ్యం ఉండటం వలన ఈ యూనివర్సిటీ ఇక్కడ స్థాపించడం జరిగిందని దీని ద్వారా విద్యార్థులు జియాలజీలో ప్రత్యక్షంగా అధ్యయనం చేయడం ద్వారా నైపుణ్యం సాధించవచ్చు అని తెలిపారు. విద్యను అభ్యసించిన అనంతరం దేశ విదేశాల్లో విస్తృతంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాము, కళాశాల ప్రొఫెసర్లు, సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## వివిధ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవము





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-29(అక్షరం న్యూస్)**
ముస్తాబాద్ మండలం జిల్లా ముస్తాబాద్ పోతుగల్ పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడలలో పోటీలు నిర్వహించారు.పోతుగల్ లో విజేతలకు ఎయిర్టెల్ భారతీ ఫౌండేషన్ సహకారంతో బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా, మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడల వల్ల శారీరక దారుఢ్యం, మానసిక చైతన్యం పెంపొందుతాయని, ప్రతి విద్యార్థి ఒక క్రీడలో నైపుణ్యం సాధించాలని ఆయన సూచించారు.దేశంలోని క్రీడాకారులందరికీ ధ్యాన్‌చంద్ స్ఫూర్తి అని కొనియాడారు. ఆయనను ప్రతి ఒకరూ ఆదర్శంగా తీసుకొని దేశానికి పతకాలు సాధించే క్రీడాకారులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలి**
**క్రీడా సంస్కృతిని పెంపొందించేందుకు**
**క్రీడాకారులు పోటీపడాలి**
**జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంలో నిర్వహించిన 3కె రన్‌ను ప్రారంభించి, పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం,ఆగష్టు 29(అక్షరం న్యూస్)**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి భవిష్యత్తులో మరింత మంచి నైపుణ్యాన్ని కనబర్చి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిన హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను కలెక్టర్ సన్మానించి, జ్ఞాపికలు అందించారు. వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మేజర్ ధ్యాన్‌చంద్ దేశానికి చేసిన సేవలు, ఆయన గొప్పతనాన్ని, క్రీడల ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థులు క్రీడల్లో అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్రీడల పోటీల వలన ఆరోగ్యం, ఉల్లాసం, సాంఘిక సౌభ్రాతృత్వం పెరిగి శారీరక, మానసిక పనితీరు మరింత మెరుగవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలని, క్రీడలు ఆడటం వల్ల మనకు ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. గ్రామీణా ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం అధికంగా ఉంటుందని, ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఆత్మవిశ్వాసం, ధైర్యం వంటి లక్షణాలు విద్యార్థులలో అలవాడతాయని అన్నారు. క్రీడలలో ఎంపిక అవడం వలన విద్య, ఉద్యోగ ఉపాధి లో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. భారత దిగ్గజం హాకీ ఆటగాడు దేశానికి, క్రీడా రంగానికి ధ్యాన్‌చంద్ చేసిన సేవలు మరువలేనివని కలెక్టర్ కొనియాడారు. భారతదేశానికి క్రీడల్లో కీర్తి సంపాదించి పెట్టిన క్రీడా దిగ్గజం ధ్యాన్‌చంద్ పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపడం అభినందనీయమన్నారు. యువతకు క్రీడా స్ఫూర్తినిచ్చేందుకు ప్రతిభను చూపి రాష్ట్ర స్థాయి క్రీడల్లో చేరేవారని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోనే యువతకు అందుబాటులో స్టేడియాల సమర్థ వినియోగం, అధునాతన పరికరాలు, కోచ్‌లకు మంచి ప్రమాణాలతో శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, మంత్రుల సహకారంతో క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ ఇన్ డోర్ స్టేడియంలో యునెక్స్ సన్ రైజ్ 11వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ బాలబాలికల బాట్మ్ మెంట్ చాంపియన్ షిఫ్ పోటోలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా శుక్రవారం ఉదయం 3కె రన్ ను సర్దార్ పటేల్ స్టేడియం వద్ద ఆదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, 3కె రన్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఇల్లెందు క్రాస్ రోడ్, జిల్లా కోర్టు, ఇందిరనగర్ సెంటర్ నుండి జెడ్పి సెంటర్ మీదుగా రన్ ర్యాలీ సాగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, అధికారులు, కోచ్ లు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.





# దర్జాగా కబ్జా....!?

**- పంట కాలువపై అక్రమ నిర్మాణం -భోజన్నపేటలో ఓ రిటైర్డ్ కార్మికుడు దౌర్జన్యం**

**- ఆలస్యంగా స్పందించిన పంచాయతీ కార్యదర్శి - నోటీసులు జారీ చేసి, పనులు నిలిపివేత**

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 29 అక్షరం న్యూస్**

ఓ కుంట నుండి వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లేందుకు ఏర్పాటుచేసిన పంట కాలువ అది. ప్రస్తుతం ఆ పంట కాలువ నిరుపయోగంగా మారడంతో ఓ రిటైర్డ్ కార్మికుడి దృష్టిలో పడింది. ఇంకేముంది దౌర్జన్యంగా అక్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టాడు. గ్రామస్తులు వద్దని వారించిన కూడా ఆయన వినిపించుకోలేదు. పిల్లర్లు నిర్మించి బేస్మెంట్ ఏర్పాటు చేసే కాడికి వచ్చింది. చాలా ఆలస్యంగా పంచాయతీ అధికారులు స్పందించి నోటీసులు జారీ చేసి, పనులు నిలిపివేశారు. పెద్దపల్లి మండలం భోజన్నపేట గ్రామంలో చొప్పరి నరసయ్య అనే రిటైర్డ్ కార్మికుడికి 360 సర్వే నంబర్ లో ఐదు గుంటల పట్టా భూమి ఉండగా, దానిని అనుకోనున్న పంట కాలువ స్థలంలో అక్రమ నిర్మాణానికి పాల్పడ్డాడు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు గ్రామస్తుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. గతంలో పంట కాలువలో ఉన్న ఆ స్థలం ఖాళీగా ఉండటంతో బస్సు సెల్టర్ నిర్మాణం చేపట్టారు. బస్ సెంటర్ వెనుక మరికొంత స్థలం ఖాళీగా ఉండడంతో దానిపై కన్నేసిన నరసయ్య అక్రమ నిర్మాణం చేపట్టారని గ్రామానికి చెందిన పెగడ మల్లయ్య, నత్తెట్ల పూచాలు, కునారపు రాములు, పల్లె మొండయ్య, బాలసాని వెంకటేశం కునారం వెంకటేశం, ఆకుల వెంకటేశం, బాలసాని రాజయ్య, ప్రవీణ్, ఆకుల ఎల్లయ్య, సతీష్ ఆరోపించారు. ఈ విషయమై గతంలో జిల్లా కలెక్టర్కు, ఇటీవల గ్రామపంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేసినట్టు వారి తెలిపారు. నర్సయ్యకు పట్టాకు 5 గుంటల స్థలం మాత్రమే ఉండగా ఐదున్నర గంటలు కొనుగోలు చేసినట్టు దొంగ పత్రం సృష్టించి ఆ స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం ఈ షెల్టర్ లో వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు చేస్తున్నామని వెనుక స్థలం కలుపుకొని బస్టాండు నిర్మాణం మరింత పెద్దగా చేయాలని నిర్ణయించినట్టు వారు తెలిపారు. అలాగే ఈ స్థలం గ్రామ అవసరాలకు కూడా వాడుకోవడానికి అవకాశం ఉందని అయితే నరసయ్య స్వార్థంతో అక్రమ నిర్మాణం చేపడుతున్నారని ఈ విషయాన్ని తమ వ్యతిరేకిస్తే దౌర్జన్యం చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, ఆ స్థలాన్ని గ్రామపంచాయతీకి అప్పగిస్తే ప్రజల అవసరాలకు వినియోగించుకుంటామని వారు తెలిపారు.



**నోటీసులు జారీ చేశా...**

**.... పంచాయతీ కార్యదర్శి కలవేన శైలజ**

భోజన్నపేట గ్రామపంచాయతీలో అనుమతి లేకుండా చొప్పరి నరసయ్య అనే వ్యక్తి నిర్మాణం చేపడుతున్నట్టు తమ దృష్టికి రాగా అతనికి నోటీసులు జారీ చేసినట్టు భోజన్నపేట గ్రామపంచాయతీ కార్యదర్శి కలవేన శైలజ అక్షరం ప్రతినిధికి తెలియజేశారు. తాము నోటీసులు ఇచ్చి వారం అవుతున్న ఇప్పటివరకు ఎలాంటి సమాధానం లేదని ఆమె తెలిపారు. ఇలాంటి డాక్యుమెంట్ లేకుండా అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ నోటీసులు ఖాదర్ చేయకుండా నిర్మాణం చేపడితే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. దీనిపై మరోసారి నోటీసులు జారీ చేసి అవసరమైతే అక్రమ నిర్మాణాన్ని తొలగించే ప్రక్రియ చేపడుతామన్నారు.

## బీఆర్ఎస్ గెలిపె లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్:-



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 29/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం స్టేషన్లో బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ వారు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలకుబిఆర్ఎస్ పార్టీని గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్టపడితే ప్రతి గ్రామంలో ప్రతి మండలాల్లో మనమే గెలుస్తాం అలాగే ప్రతి గ్రామంలో తమ తమ వార్డులలో ప్రతి ఒక్కరు తమ ఓటర్ లిస్టులను చెక్ చేసుకోండి అలాగే ప్రతి గ్రామ పంచాయతీలో సామాన్యయంగా ప్రతి ఒక్కరు సైనికుల పనిచేయాలి అని మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మండలం పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ అహ్మద్, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్,రెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ , ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,మాజీ మండల అధ్యక్షులు మోడెమ్ రవీందర్ గౌడ్,టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, మాజీ ఎంపీటీసీ సట్ల వెంకన్న, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్,మాజీ సర్పంచ్ గణపారపు సరిత,రమేష్, ఎన్నమల్ల ప్రభాకర్,ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 31న ముదిరాజ్ మహాసభ మహబూబాబాద్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం.

తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు,శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ రాకు

మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 29/అక్షరం న్యూస్:-



తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహబూబాబాద్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఈనెల 31 ఆదివారం ఉదయం 10.30 గంటలకు బాలాజీ గార్డెన్ లో సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుర్రాల మల్లేశం ముదిరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకట్రాం నర్సయ్య ముదిరాజ్,హాజరవుతారని రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు,ముదిరాజుల రాజకీయ భవిష్యత్ దిశా నిర్దేశం,రానున్న ఎన్నికల్లో ముదిరాజుల పక్షాన నిలబడి ముదిరాజులను గెలిపించడం కొరకు, మహబూబాబాద్ జిల్లాలోముదిరాజులు,ఆర్థికంగా,రాజకీయపరంగా అభివృద్ధికి,భవిష్యత్తు ప్రణాళిక రూపకల్పన చేయుట కొరకు సమావేశంలో చర్చించనున్నారు. ఈ సమావేశానికి మహబూబాబాద్ జిల్లాలోని జిల్లా ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు,ఇన్చార్జీలు మరియు జిల్లా కార్యవర్గం, నియోజకవర్గాల ఇన్చార్జిలు, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు,గ్రామ సొసైటీ అధ్యక్షులు,కార్యవర్గం,కుల పెద్ద మనుషులు మరియు సొసైటీ సభ్యులు,జిల్లా యువజన సంఘాల బాధ్యులు,మహిళా సంఘాల బాధ్యులు ప్రతి ఒక్క ముదిరాజు ఈ సమావేశానికి హాజరుకావాల్సిందిగా పేరు,పేరున కోరుచున్నాము

ఎజెండా

సమావేశ ముఖ్య ఉద్దేశం

1) గ్రామస్థాయిలో రాజకీయ అవగాహన ,ముదిరాజ్ లు నాయకత్వం వహించే విధంగా చూడడం

2) ముదిరాజ్ మత్స్యకారులకు 50 సంవత్సరాలకే పెన్షన్ వచ్చే విధంగా పోరాటం చేయడం.

3) గత సంవత్సరం లో అకాల వర్షంతో కొట్టుకుపోయిన చెరువులు, కుంటలు ,చేపల వలలకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్

4) ప్రతి ముదిరాజ్ మత్స్యకారునికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమరుపరచాలని

5) రానున్న రోజులలో గ్రామపంచాయతీ ఎంపీటీసీలుగా, జెడ్పిటిసి లుగా సర్పంచ్ లుగా నిలబడే వారికి రాజకీయ అవగాహన కల్పించడం ,వారికి పార్టీలకు అతీతంగా సీట్లు ఇప్పించేలి విధంగా ముదిరాజ్ మహాసభ చూడడం

6 )రాష్ట్ర ప్రభుత్వం సొసైటీలకు ఉచిత చేప పిల్లలకు బదులుగా ,నగదు బదిలీ కోసం కృషి పై డిమాండ్ లు సాదించుకునేందుకు ముదిరాజులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సత్తా చాటాలని కోరుతూ తెలిపారు.

# జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు









**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 29/అక్షరం న్యూస్**

స్థానిక జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల నుండి ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వరకు కేసముద్రం మండల సీనియర్ హాకీ మరియు బాస్కెట్బాల్ క్రీడాకారులు మరియు హై స్కూల్ విద్యార్థులు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం వన్ కె రన్ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కొమ్ము రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు మరియు కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి హాజరై జెండా ఊపి రన్ ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో ఉత్సాహంగా రన్ లో ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు పరిగెత్తారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథి మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఆగస్టు 29 2012 నుండి ఈ క్రీడా దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తున్నారని క్రీడాకారులు ధ్యాన్ చంద్ స్ఫూర్తిగా తీసుకొని దేశానికి మంచి పేరు తేవాలన్నారు. గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు మరియు క్రీడాకారులకు పెద్దపీట వేస్తున్నారని రాష్ట్రంలో ముఖ్యమంత్రి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు,క్రీడ పాఠశాలలను ఏర్పాటు, అచ్యునత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు నగదు పురస్కారాలతో సత్కరిస్తున్నారని తెలిపారు. కాబట్టి క్రీడాకారులు గ్రామీణ స్థాయి నుంచి పట్టుదలతో ఆడి ఉన్న శిఖరాలు చేరుకొని మన గ్రామానికి రాష్ట్రానికి దేశానికి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం వేం ట్రస్టు ద్వారా జాతీయస్థాయిలో రాణించిన కేసముద్రం చెందిన 10 మంది క్రీడాకారులకు హాకీ మరియు బాస్కెట్బాల్ క్రీడాకారులకు సన్మానం చేయడం జరిగింది, దానితోపాటు 25 వేల విలువైన క్రీడా సామాగ్రి బాస్కెట్బాల్స్ హాకీ స్టిక్స్ బ్యాడ్మింటన్ రాకెట్స్ వాలీబాల్స్ టెన్నికోల్ రింగ్స్ మొదలగునవి వేం ట్రస్ట్ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ సర్వయ్య,ఎస్సై మురళీధర్ రాజ్,స్థానిక నాయకులు రావుల మురళి,అల్లం నాగేశ్వరరావు, బండారు వెంకన్న,బండారు దయాకర్,సతీష్,కదిర సురేందర్, స్థానిక హెచ్ఎం బి రాజు, ఎంఈఓ కాలేరు యాదగిరి, పాలిటెక్నిక్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ నరసయ్య, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్,దామల్ల విజయ్ చందర్ తో పాటు మండల క్రీడాకారులు మరియు ప్రజా ప్రతినిధులు దాదాపు 200 మంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**లిలిఆగస్టు 30 లోపు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల పై అభ్యంతరాలు అందించాలి**

**లిగ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-29 అక్షరం న్యూస్**

సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని 263 గ్రామ పంచాయతీల పరిధిలోని 2432 వార్డులలో 4,04,209 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 లోపు తెలియజేయాలని , ఆగస్టు 31 లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు. ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 2432 డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఆగస్టు 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను ఆగస్టు 30 లోపు ఎంపిడిఓ కార్యాలయంలోఅందించాలని అన్నారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## 26వ వార్డులో గడపగడపకు మన శ్రావణ్ పోస్టర్ ఆవిష్కరణ



### వార్డు సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తా

**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 29 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని 26 వార్డులో కుక్క శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మన వార్డులో గడపగడపకు మన శ్రావణ్ అనే పోస్టర్ వార్డు సభ్యులతో కలిసి ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా కుక్క శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నా వార్డు ప్రజలతో క్షేత్రస్థాయిలో గడపగడపకు వెళ్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ నాకు వీలైనంత సహాయం సహకారం అందిస్తానని తెలుపడం జరిగిందని మరియు గత 30 సంవత్సరాలలో తన 26 వార్డులో ఏ అభివృద్ధికి నోచుకోలేదని డ్రైనేజీ అస్తవ్యస్తమయందని చిన్న చినుకుకే మెమీన్ పుర డ్రైనేజ్ నీరు ఇంట్లోకి వస్తుందని గత ఐదు సంవత్సరాల నుండి వార్డు ప్రజలు నరకం చూస్తున్నారని మరియు కమాన్ వాడ ఉదయ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా ఉందని డ్రైనేజీల మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉన్నాయని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తమైందని అన్నారు వచ్చే మున్సిపల్ ఎన్నికలలో 26వ వార్డు నుండి తమను గెలిపిస్తే వార్డులోని సమస్యలు కచ్చితంగా పరిష్కరిస్తానని వార్డు అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు ప్రజాసేవ కోసం నా ఉద్యోగం సైతం వదులుకొని రానున్న కౌన్సిలర్ ఎన్నికల్లో బరిలో ఉంటానని చదువుకున్న యువత ముందుకు వస్తే వార్డ్ అభివృద్ధి చెందుతుందని తను చేసి చూపిస్తానని తనకు ఒక్క సారి అవకాశం ఇవ్వమని వార్డ్ ప్రజలను కోరారు ఈకార్యక్రమంలో 26 వార్డ్ ప్రజలు కుక్క నంబయ్య అశోక్ కమలాకర్ శంకర్ రాజు, కుక్క విజయ్ శ్రావణ్, ప్రేమ్ రాజు ఆల్బర్ట్ తదితరులు పాల్గొన్నారు

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జాటోత్ హరీష్ నాయక్





**మహబూబాబాద్/కేసముద్రం/ఆగస్టు 29/అక్షరం న్యూస్ :**
-బ్రహ్మం గారి గుడి తండాలో ఇస్లావత్ ద్వాలి తిరుపతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం చేపట్టినారు.ఇట్టి అన్నదాన కార్యక్రమం విజయవంతం చేసిన కేసముద్రం ప్రజలు బ్రహ్మంగారి తండా ప్రజలు పేరుపేరునా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపినారు.ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జాటోత్ హరీష్ నాయక్,ఇస్లావత్ ద్వాలి తిరుపతి, బానోత్ బాలు డోజర్ వెంకన్న,రూపలాల్, రమేష్,పవన్,గణేష్, ఉప్పలయ్య,బాలాజీ,నరేష్, జీవుల మాధ్య వీరు, తదితరులు కార్యవర్గంలో పాల్గొన్నారు.

## చిల్లం చర్ల రామారావును పరమార్శించిన డా.అనిల్ గుప్తా -సమ్మిగౌడ్ చిలువేరు.





**మహబూబాబాద్/కేసముద్రం /ఆగస్టు 29/ అక్షరం న్యూస్ :**
-కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన వ్యాపారవేత్త చిల్లం చర్ల రామారావు సతీమణి సమత ఇటీవల అనారోగ్యంతో మరణించగా హైదరాబాద్ ఎల్బీనగర్ లోని గ్రీన్ హిల్స్ కాలనీలో వారి నివాసానికి వెళ్లి రామారావు,వారి పిల్లలు శ్వేత,శ్రావ్య లను పరామర్శించి,వారి కుటుంబం తో ఉన్నటువంటి బంధాన్ని గుర్తుచేసుకొని వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి సమత పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, డాక్టర్ బోనగిరి అనిల్ గుప్తా.ఈ పరమార్శలో వీరి వెంట శ్రీరాం శెట్టి రఘు, భవిరిశెట్టి శ్రీనివాస్, మాలే శ్రీనివాస్, భవిరిశెట్టి రాజేశ్వరరావు,శ్రీరంగం ఉపేందర్, మాలే కలినాథ్ తదితరులు ఉన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు



**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 29 అక్షరం న్యూస్**
ఆగస్టు 29 జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గాయత్రీ విద్యానికేతన్ లో క్రీడా దినోత్సవం వేడుకలను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మనం జాతీయ క్రీడా దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 29 నిర్వహించుకుంటామని ఈ సందర్భంగా గాయత్రి విద్యానికేతన్ లో పిల్లలకు వాళ్ళ యొక్క జీవితంలో ఆటలు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి ఆటలలో పాటించవలసిన నియమ నిబంధనలను దాని వలన కలిగే ప్రయోజనాలను తెలియజేసి ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయులైన ఆకుల అజయ్ మరియు బట్టల మంజుల లను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ సార్ కరెస్పాండెంట్ రజనీ దేవి ప్రిన్సిపల్ విజయ్ మరియు వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 29 అక్షరం న్యూస్:**
లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో కల్వచర్ల గ్రామంలో అనవేన రాజ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా పేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ రాజ్ కుమార్ పుట్టిన రోజు తీసుకొన్న మంచి నిర్ణయాన్ని అభినందిస్తునమని అలాగే సమాజంలో ఎవరూ ఆకలితో ఉండకూడదు అన్నదే మా లయన్స్ క్లబ్ ప్రధాన ధ్యేయమని, వీలు అయినంత వరకు పేద కుటుంబాలకు చేయూతనివ్వడం లయన్స్ క్లబ్ యొక్క బాధ్యతగా భావిస్తున్నాము.పేద ప్రజల అండగా నిలబడటమే నిజమైన సేవ. ఇలాంటి సేవా కార్యక్రమాలు క్లబ్ సభ్యుల సహకారంతో మరింత విస్తృతంగా సేవ కార్యక్రమాలు కొనసాగిస్తాము అని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ మరియు కురుమల్ల కుమార్,గడ్డి శ్రీకాంత్,కొయ్యగా సంపత్,గొల్లపల్లి అభిలాష్ గౌడ్ ,శీలం లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు..

# సీజనల్ వ్యాధుల పట్ల ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలి

### వార్డెన్లు విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి.. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/బూర్గంపాడు, అక్షరం న్యూస్ /ఆగస్టు 29:**
వాతావరణం మార్పు వలన గ్రామాలలో వైరల్ ఫీవర్ విజృంభిస్తున్నందున హెచ్ఎం, ఉపాధ్యాయులు మరియు వార్డెన్ సమన్వయంతో ఉండి ఆశ్రమ పాఠశాలలో చదివే పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు బూర్గంపాడు మండలం ఉప్పుసాక గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలను మరియు వద్దుగూడెంలోని జిపిఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉప్పుసాకా ఆశ్రమ పాఠశాలను సందర్శించి డార్మెటరీ, డైనింగ్ హాల్, వంటగది, సిక్ రూమ్ పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం పనిచేస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది ఎటువంటి విభేదాలు పెట్టుకోకుండా అందరూ కలిసికట్టుగా ఉండి విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్యంతో పాటు వారి విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహార అందించాలని, స్టోర్ రూమ్ లో నాసిరకమైన ఆహార పదార్థాలు డేట్ అయిపోయినవి ఉంటే వెంటనే తీసివేయాలని, జిసిసి నుంచి సరఫరా అయ్యే ప్రతి వస్తువు నాణ్యతగా ఉన్నవి తీసుకోవాలని అన్నారు. అనంతరం సిక్ రూములో వైద్య సేవలు తీసుకుంటున్న విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకొని, పిల్లలు అనారోగ్య బారిన పడినప్పుడు మెడికల్ క్యాంపులు నిర్వహించారా లేదా అని హెచ్ ఎం ని అడిగి తెలుసుకుని,పిల్లలకు రెండు మూడు రోజులు మించి జ్వరంగా ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న పీహెచ్సీకి తీసుకొని పోయి వైద్య పరీక్షలు చేయించి పిల్లల తల్లిదండ్రులకు మరియు డిడి ట్రైబల్ వెల్ఫేర్ ,ఏ టి డి ఓ దృష్టికి విషయం తెలియజేయాలని అన్నారు. అనంతరం సిక్ రూమ్ లోని మందులను పరిశీలించి ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఎక్స్పైరీ డేట్ ఈనెలాఖరు వరకే ఉందని కొత్త స్టాకు తీసుకోలేదా అని ఏఎన్ఎంని అడిగి తెలుసుకుని డేట్ అయిపోయిన మందులు ఉంటే వెంటనే తీయించి వేయాలని అన్నారు. అనంతరం డిఎంహెచ్వో కు ఫోన్ కాల్ ద్వారా ఆదేశాలు జారీ చేస్తూ ఉప్పుసాక పాఠశాలలో నిర్వహించిన మెడికల్ క్యాంపుల వివరాలు, పిల్లల యొక్క ఆరోగ్య స్థితిగతులకు సంబంధించిన డాటా తనకు అందజేయాలని, సరిపడా మందులు ఈ పాఠశాలకు సరఫరా చేసి మెడికల్ క్యాంపులు మరలా నిర్వహించాలని ఆదేశించారు. వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించి వంటగదిని వంట సామాగ్రిని ఎప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని, పాఠశాల ఆరుబయట రాత్రిపూట పిల్లలు ఎవరు? రాకుండా చూడాలని, వర్షాకాలంలో విషపూరితమైన క్రిమి కీటకాలు పాములు తేళ్లు సంచరించే అవకాశం ఉన్నందున ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్ఎం కు ఆదేశించారు. అనంతరం ప్రైమరీ పాఠశాలలోని ఉద్దీపకం వర్క్ బుక్ -2 నిర్వహణ తీరును పరిశీలించారు. ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన ప్రతి అంశం విద్యార్థులకు తెలియజేసే విధంగా బోర్డుపై వ్రాయించాలని అన్నారు. చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం ఒక్కొక్క విద్యార్థినీ లేపి ఉద్దీపకం నకు సంబంధించిన పదాలను బోర్డుపై వ్రాయించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల మరమ్మత్తుల కొరకు నిధులు విడుదలయ్యాయనీ విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వాష్ రూమ్, టాప్స్, టాయిలెట్స్ ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించాలని హెచ్ఎంకు సూచించారు.

అనంతరం వడ్డేగూడెం జిపిఎస్ పాఠశాలను సందర్శించి ఉద్దీపకం వర్క్ బుక్ -2 చిన్నారులకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించి చిన్నారులను ఉద్దీపకములోని అంశాలు ఏ విధంగా చదువుతున్నది చూసి పిల్లలు ఉద్దీపకం లోని అంశాలు పదాలు చదవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉద్దీపకంలోని ప్రతి అంశం పదాలు ఉపాధ్యాయులు ముందుగా చదువుకొని ఆ తర్వాత పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉద్దీపకం వర్క్ బుక్ పిల్లలకు బోధన విషయంలో నిర్లక్ష్య వైఖరి కనబరిస్తే సంబంధిత ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, ఎస్ సి ఆర్ పి ప్రతిరోజు మీ పరిధిలోని పాఠశాలలను తప్పనిసరిగా పర్యవేక్షణ చేసి ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించి దానికి సంబంధించిన ఫీడ్బ్యాక్ తనకు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పుసాక పాఠశాల హెచ్ఎం భీమ, వార్డెన్ శశికళ, ఎస్ సి ఆర్ పి మాధవి, వద్దుగూడెం జిపిఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు బాలు తదితరులు పాల్గొన్నారు.



## న్యాయ వ్యవస్థ దేశ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### డీఎల్ఎస్ఏ కార్యదర్శి స్వప్న రాణి




**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 29 అక్షరం న్యూస్**
ప్రతి ఒక్కరూ దేశ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి స్వప్న రాణి అన్నారు.శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ బిసి కళాశాల బాలుర వసతి గృహం-2లో డిఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వప్న రాణి మాట్లాడుతూ చట్టాల పట్ల అవగాహన లేకపోవడం వల్ల చాలామంది తమ హక్కులను కోల్పోతున్నారని, అన్యాయానికి గురవుతున్నారని పేర్కొన్నారు.విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో తమకు,తమ కుటుంబాలకు,సమాజానికి మేలు చేయవచ్చని ఆమె సూచించారు.ఈ సదస్సు యువతలో న్యాయ స్పృహను పెంపొందించడానికి ఉద్దేశించినదని తెలిపారు.సదస్సులో పాల్గొన్న న్యాయవాదులు విద్యార్థులకు వివిధ చట్టాల గురించి వివరించారు ముఖ్యంగా, పోక్సో చట్టం,బాల కార్మిక చట్టం, సైబర్ క్రైమ్స్,మహిళల హక్కులు,పౌర చట్టాలు వంటి వాటిపై పూర్తి అవగాహన కల్పించారు.విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్ భాను సంకీర్తన ఆర్.ఝాన్సీ, బర్ల రమేష్ బాబు శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు సన్మానం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 29 అక్షరం న్యూస్:**
లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలని ఆధ్వర్యంలో శుక్రవారం ప్రఖ్యాత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ జీవిన్ చంద్ జన్మదినం సందర్భంగా రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో కోల్ ఇండియా,జాతీయ, రాష్ట్ర ,జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్న ముకేష్ కుమార్, కె ఏల్ ఎన్ ప్రసాద్, బి సదానందం,అగ్గి నాగరాజు,సారం చంద్రశేఖర్,పుల్లయ్య , అఖిల్ హాకీ, ఇతర క్రీడాకారులను లయన్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. సందర్భంగా మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ క్రీడలు మన ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా, క్రమశిక్షణ, జట్టు భావన, ఓటమిని ఓర్పుతో స్వీకరించడం నేర్పిస్తాయి. మనమంతా క్రీడాస్ఫూర్తిని మన జీవితంలో భాగం చేసుకోవాలి.జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మనమందరం క్రీడలను జీవితంలో భాగం చేసుకోవడం, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగడంతో పాటు ఓటమి ఒక పాఠం, గెలుపు ఒక ప్రేరణ గా తీసుకొని ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కో ఆర్డినేటర్ మొల్మురి శ్రీనివాస్,కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి, ఉపాధ్యక్షులు కేశవ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్, లొంక కేసారం మాజీ సర్పంచ్ మంజూర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క అధికారి విధులను పకడ్బందీగా నిర్వహించాలి

.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 29 అక్షరం న్యూస్**
సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒక్క అధికారి, ప్రభుత్వ సిబ్బంది తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కార్యాలయంలో నిరుపయోగంగా (పాడైన) ఉన్న పాత స్కానర్ ,ప్రింటర్ మొదలైన సామాగ్రి తొలగించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని, వారి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో గణేష్ ఉత్సవాలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 29 అక్షరం న్యూస్**
మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో గణేష్ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇండోర్ గేమ్స్ షెడ్లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో కళాశాల ప్రిన్సాల్ బి విష్ణువర్ధన్, సింగరేణి సంస్థ ఆరి3 జిఎం నరేంద్ర సుధాకర్రావ్, అడ్రియాల ప్రాజెక్టు జిఎం కె నాగేశ్వర్రావ్, జిఎం దేబాదుల బైద్య, సింగరేణి విభాగాల అధిపతులు, అధికారులు, ఎంపిడివో శైలజ, ఎఇ మహేందర్రెడ్డి, కాంట్రాక్టు అధ్యాపకులు, ఔట్సోర్సింగ్ సిబ్బంది, ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మహా అన్నప్రసాదం అందజేశారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు.

# ముగిసిన మండల జోన్ స్థాయి టోర్నమెంట్ కం సెలక్షన్






**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్** ఉమ్మడి రామగుండం (పాలకుర్తి అంతర్గాం రామగుండం ఈస్ట్ వెస్ట్) మండల్ జోన్ స్థాయి టోర్నమెంట్ కం సెలక్షన్స్ స్థానిక జెడ్పిహెచ్ఎస్ జ్యోతి నగర్ రామగుండంలో జిల్లా విద్యాధికారి మాధవి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో క్రీడాకారులు ఎదిగి దేశానికి పేరు తీసుకురావాలని కోరారు. సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన అంతర్జాతీయ ఆర్చరీ క్రీడాకారుని చికిత కెనడాలో జరిగిన వరల్డ్ ఛాంపియన్ గెలుచుకోవడం రావడం ఆమె మన జిల్లా వాసి కావడం మనకు గర్వకారణం అని పేర్కొన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని పాఠశాలల్లో పిల్లలు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో మంచి నైపుణ్యాన్ని సాధించాలని ఆకాంక్షించారు. రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేశం మాట్లాడుతూ క్రీడలు విద్యార్థి దశలో ఎంతో అవసరమని క్రీడాకారులకు శారీరక మానసిక తో పాటు దేశానికి ఉపయోగపడే సైనికులుగా తయారవుతారని కంప్లీట్ చేయండి పిల్లల్లో ఉన్న ని కూడా శక్తి బయటకు వస్తుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ కనుకుంట్ల లక్ష్మణ్ మాట్లాడుతూ క్రీడలలో జిల్లా క్రీడాకారులను అన్ని స్థాయిలలో ముందుకు తీసుకుపోవడానికి వ్యాయామ ఉపాధ్యాయులందరూ కృషి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి మండల విద్యాధికారి విమల అంతర్గాం విద్యాధికారి ఏకాంబరం, పేట సంగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ సురేందర్ రమేష్ రామగుండం జోనల్ సెక్రెటరీ శోభారాణి సోమశేఖర్ మాధవి జావిద్ తిరుపతి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు కోసం సంఘటితం కావాలి

**హమాలీ కార్మికుల ఐక్యతే సంక్షేమ బోర్డుకు పునది**

**తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుంటి సామ్రాజ్యం, అన్నేడి వెంకటరెడ్డి**

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 29 అక్షరం న్యూస్**
హమాలి సంక్షేమ బోర్డు ఏర్పాటుకై కార్మికులు సంఘటితం కావాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హమాలీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుంటి సామ్రాజ్యం, ఏ. వెంకట్ రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రైల్వే గుడ్ షెడ్ హమాలీల కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జంగా సంపత్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కార్మిక క్షేత్రమైన పెద్దపల్లి జిల్లాలో వేల సంఖ్యలో హమాలీ కార్మికులు పనిచేస్తున్నారని కార్మికులకు భద్రత, భరోసా, కనీస సౌకర్యాలు కల్పించడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, హమాలీలకు గుర్తింపు కార్డులు ఇచ్చి భద్రత - భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణలో రాహుల్ గాంధీ పాదయాత్ర సమయంలో కూడా ఆయన వెంట పాదయాత్రలో లక్షలాదిమంది హమాలీ కార్మికులు పాల్గొన్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్లాట్ఫాం గిగ్ కార్మికులకు బోర్డు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, కానీ హమాలీల వెల్ఫేర్ బోర్డు మాట మాత్రం మరిచిపోయారని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హమాలీల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏ రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా హమాలీల పక్షాన తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్



గా హమాలీ బోర్డ్ సాధనకు రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న హమాలీ కార్మికులను సంఘటితం చేస్తూ ప్రతి జిల్లాలో మహా సభలు, సమావేశాలు నిర్వహిస్తూ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులను ఆహ్వానిస్తూ మెమోరాండాలు అందజేస్తున్నామని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వచ్చే నెలలో పెద్ద ఎత్తున జిల్లా మహా సభ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా బాధ్యులు జంగా సంపత్ యాదవ్, కామ భూమన్న, కొమ్ము మధు, కీసరి సదయ్య, చంద్రయ్య, బండారి రమేష్, కొమ్ము సందీప్, తిరుపతి, రవి, అంబటి శంకర్, తదితరులు పాల్గొన్నారు

# నేడు వెల్ది మోడల్ స్కూల్లో స్పాట్ అడ్మిషన్లు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 29:**
మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ సెకండియర్ వరకు మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం 30న (శనివారం) స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ తెలిపారు. మోడల్ స్కూల్లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ సెకండియర్ కు సంబందించిన బాలికలకు హాస్టల్ సదుపాయం కలదని, స్పాట్ అడ్మిషన్ల కొరకు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో రావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9000283113 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని అన్నారు.

# పొన్నం సత్తయ్య గౌడ్ కు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు






**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -29(అక్షరం న్యూస్ )**
రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తండ్రి సత్తయ్య గౌడ్ 15వ వర్ధంతి ని పురస్కరించుకుని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన ఘాట్ వద్ద ఏర్పాటుచేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ముస్తాబాద్ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, మార్కెట్ కమిటీ చేర్మెన్ తలారి రాణి నర్సయ్య, మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్ , ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భాను కుమార్ పట్టణ ఉపాధ్యక్షులు ఎద్దెండి మహేందర్ రెడ్డి ముస్తాబాద్ మండల మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కలకొండ కిషన్ రావు, దీటి నర్సింలు, మాజీ మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ ఎల్లా గౌడ్, క్యారం రాజు, కదిరే సత్తయ్య గౌడ్ తదితరులు..పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

**-ఎమ్మెల్యే మురళి నాయక్**



**మహబూబాబాద్/కేసముద్రం /ఆగస్టు 29/అక్షరం న్యూస్ :**
-సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధని ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే మురళి నాయక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యపరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో కేసముద్రం మండలం సబ్ స్టేషనుకు చెందిన భూక్య జ్యోతికి రూ. 26 వేలు, గుగులోత్ సునీతకు రూ. లక్ష ఇరవై వేలు, దన్నసరి గ్రామానికి చెందిన వాంకుడోత్ మమతకు 68 వేల చెక్కులను ఎమ్మెల్యే మురళి నాయక్ అందజేశారు. చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం రేవంత్ రెడ్డి అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, దస్రునాయక్, బండారు దయాకర్, యూత్ ప్రెసిడెంట్ బాదావత్ పవన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ



**పెద్దపల్లి రూరల్ ఆగస్టు 29 అక్షరం న్యూస్బీ**
పెద్దపల్లి మండలంలో పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి , విజిలెన్స్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు దీనిలో భాగంగా డీలర్లకి ఎఫ్ సి ఓ నిబంధనలను అమలు చేయాలని లేనిచో డీలర్లపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు మరియు రైతు సోదరులు కూడా యూరియాను మోతాదుకు మించి వాడకూడదని మండల వ్యవసాయ అధికారి అలివేణి తెలియజేశారు నానో యూరియా వాడకం వల్ల తక్కువ పెట్టుబడి ఎక్కువ దిగుబడి సాధించవచ్చని పెద్దపల్లి మండలంలో ఎలాంటి యూరియా కొరత లేదని తెలిపారు.

# నానో యూరియా మొక్క ఎదుగుదలకు తోడ్పడుతుంది

**- మండల వ్యవసాయ అధికారి**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 29 అక్షరం న్యూస్:**
రామగిరి మండలంలో కల్వచర్ల గ్రామంలో రాపల్లి రమేష్ అనే రైతుకు చెందిన వరి పొలంలో నానో యూరియా ద్రావణాన్ని పిచికారి చేయడాన్ని,మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ పరిశీలించారు. నానో యూరియా ద్రావణాన్ని 500ఎంల్/ఎకరానికి ద్రావణాన్ని ఆకులపై పిచికారి చేసినట్లయితే నానో యూరియా 50 నానో మైక్రాన్ కంటే తక్కువ ఉండడం ద్వారా పత్ర రంధ్రాల ద్వార చొచ్చుకపోయి వేగవంతంగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు .తద్వారా మొక్క ఎదుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు అదేవిధంగా 19-19-19, పాలిఫిడి వంటి ద్రావణాలను పిచికారి చేయడం ద్వారా అధిక దిగుబడి సాధించేందుకు అని తెలిపారు. పరిశీలనలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి ,రైతులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు.



**మహబూబాబాద్ కేసముద్రం /ఆగస్టు 29/అక్షరం న్యూస్ :-**
గవర్నమెంట్ డిగ్రీ కళాశాల,కేసముద్రంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని తెలుగు విభాగాధిపతి సోమ ప్రవీణ్ ప్రారంభించి,భాషా ప్రాధాన్యం గురించి విద్యార్థులకు వివరించారు. ఆయన మాట్లాడుతూ %-% "తెలుగు భాష మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబం గిడుగు వెంకటరామమూర్తి జయంతిని పురస్కరించుకొని జరుపుకునే తెలుగు భాషా దినోత్సవం మనందరికీ గౌరవదినం" అని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రాజు మాట్లాడుతూ %-% "మన భాషను కాపాడుకోవడం, భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి విద్యార్థి బాధ్యత. ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పు లేదు, కానీ మన తెలుగు మాధుర్యాన్ని మరిచిపోవద్దు" అని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కవితలు, వ్యాసాలు, ప్రసంగాలతో తెలుగు భాషా వైభవాన్ని ప్రతిబింబించారు. కార్యక్రమంలో అధ్యాపకులు లెంకల సంతోష్ రెడ్డి, చింతేటి మైసయ్య, గడిదెల రాజు, అలువాల.యాదగిరి , మహమ్మద్ మున్ని, జి. రమేష్, ఎస్. రవి, బి. మంజుల, కె. రమాదేవి , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హాకీ దిగ్గజం ధ్యాన్ చంద్ ఘన నివాళులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 29:**
జాతీయ క్రీడా దినోత్సవాన్ని మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హాకీ ఆటను జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యకుడు వై,కుమార్ గౌడ్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వై.కుమార్ గౌడ్ మాట్లాడుతూ ధ్యాన్ చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా నిర్వహించడం ఆయన క్రీడా స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తుందని. ధ్యాన్చంద్ ఆశయ సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని గుర్తించాలని అన్నారు. కార్యక్రమంలోవెల్ది మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, మల్కపురం లక్ష్మయ్య, కౌడగాని మోహన్ రావు. ముసిపట్ల విజయ్. మినుముల వెంకట రెడ్డి, కోళ్ల శ్రీనివాస్, మర్కాలయాదిరెడ్డి, యాకస్వామి. ముప్పిడి సాంబ, శ్రీనివాస్ రెడ్డి, కోళ్ల రాజు, మహేందర్ రెడ్డి, ఎడ్ల బాలరాజు, రంగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గణపతికి కుంకుమ పూజ



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 29 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని ఏ బ్లాక్ లోని ఏ బ్లాక్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో మహిళా మణులు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. వినాయక సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతిఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి వివిధ రకాల పూజ కార్యక్రమాలను నిర్వహించి ప్రాణికోటి సుభిక్షంగా ఉండాలని వానలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మహిళా మణులు కుంకుమ పూజలు నిర్వహించి ఆ బొజ్జ గణపయ్యను వేడుకున్నారు ఈ కార్యక్రమంలో వినాయక సేవా సమితి నిర్వాహకులలు ఎర్రం శంకర్, చింతం మహేందర్, పందుల సోమశంకర్, పందుల సతీష్, అరుణ్, సురేష్, లక్సమాన్, మహిళా మణులు ,భక్తులు పాల్గొన్నారు.

# గుమ్మడికాయలను అంత తేలిగ్గా తీసిపారేయకండి..



గుమ్మడికాయల్లో మనకు రెండు రకాల కాయలు అందుబాటులో ఉంటాయన్న విషయం విదితమే. సాధారణ గుమ్మడికాయలను అందరూ తింటారు. కానీ బూడిద గుమ్మడికాయలను మాత్రం కేవలం దిష్టి తీయడానికి లేదా గుమ్మం వద్ద దిష్టి తగలకుండా కట్టేందుకు మాత్రమే ఉపయోగిస్తారు. వాస్తవానికి బూడిద గుమ్మడికాయ కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. బూడిద గుమ్మడికాయతో జ్యూస్ తయారు చేసి రోజూ తాగితే అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. అలాగే దీంతో వంటకాలను కూడా చేసి తినవచ్చు. 100 గ్రాముల బూడిద గుమ్మడికాయను తింటే అందులో 96 శాతం నీరే ఉంటుంది. 17 క్యాలరీల శక్తి మాత్రమే లభిస్తుంది. 4 గ్రాముల పిండి పదార్థాలు, 3 గ్రాముల ఫైబర్, 1 గ్రాము ప్రోటీన్లు ఉంటాయి. అలాగే వీటిలో విటమిన్లు సి, బి1, బి2, బి3, బి5, బి6లతోపాటు క్యాల్షియం, ఐరన్, పొటాషియం, ఫాస్ఫరస్, మెగ్నిషియం, జింక్, మాంగనీస్ అధికంగా ఉంటాయి.

బరువు తగ్గేందుకు.. బూడిద గుమ్మడికాయల్లో 96 శాతం మేర నీరే ఉంటుంది కనుక ఈ కాయలను తిన్నా లేదా జ్యూస్‌ను తాగినా శరీరానికి చల్లదనం లభిస్తుంది. శరీరంలో ఉండే వేడి పోతుంది. శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. డీహైడ్రేషన్ సమస్య రాకుండా ఉంటుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యంలో ఉంటాయి. దీంతో శరీరం యాక్టివ్‌గా, చురుగ్గా ఉంటుంది. బూడిద గుమ్మడికాయలతో మనకు చాలా తక్కువ క్యాలరీలు లభిస్తాయి. పైగా ఫైబర్ ఉంటుంది కనుక దీన్ని తిన్నా లేదా జ్యూస్‌ను తాగినా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు సమస్యతో ఇబ్బంది పడుతున్నవారు బూడిద గుమ్మడికాయను తింటుండాలి. దీంతో బరువును తగ్గించుకోవచ్చు. బరువు నియంత్రణలో ఉంటుంది.

జీర్ణ వ్యవస్థకు..బూడిద గుమ్మడికాయల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. ఈ కాయలను తింటే కడుపు ఉబ్బరం తగ్గుతుంది. ఈ కాయలు సహజసిద్ధమైన ఆల్కలైన్ స్వభావాన్ని కలిగి ఉంటాయి. అందువల్ల శరీరం లేదా జీర్ణాశయంలో అధికంగా ఉండే ఆమ్లాలను బయటకు పంపుతాయి. బూడిద గుమ్మడికాయలు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. ఈ కాయలను తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సంబంధ సమస్యలు రాకుండా చూస్తుంది. ఈ కాయలను తింటే అనేక రకాల బి విటమిన్లు లభిస్తాయి. ఇవి మన శరీరానికి శక్తి నిరంతరం అందేలా చూస్తాయి. దీంతో శరీరం చురుగ్గా ఉంటుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. యాక్టివ్‌గా ఉంటారు. తీవ్రమైన అలసట, నీరసం సైతం తగ్గిపోతాయి.

మానసిక ఆరోగ్యానికి..బూడిద గుమ్మడికాయ మెదడుపై రిలాక్స్ ఫీలింగ్ ను కలగజేస్తుంది. అందువల్ల ఈ కాయలను తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. ఈ కాయలను తింటే శరీరంలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. లివర్, కిడ్నీలు డిటాక్స్ అవుతాయి. ఆయా భాగాల్లో ఉండే వ్యర్థాలను శరీరం సులభంగా బయటకు పంపుతుంది. దీంతో రోగాలు రాకుండా ఉంటాయి. ఇలా బూడిద గుమ్మడికాయలతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఈ కాయలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

క్రాన్ బెర్రీలను తినడం వల్ల ఎన్ని లాభాలు ఉన్నాయో తెలుసా..? కచ్చితంగా వీటిని రోజూ తినాలి..! మనకు తినేందుకు అనేక రకాల పండ్లు అందుబాటులో ఉన్నాయి.

# అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లకు నెయ్యి విషంతో సమానమట..!



భారతీయ వంటకాల్లో చాలావరకు నెయ్యితో చేసేవే ఉంటాయి. స్వీట్స్ నుంచి టిఫిన్స్ వరకు ప్రతీది నెయ్యితో తినేవాళ్లు ఎక్కువగా ఉంటారు. నెయ్యితో ఆహారానికి అదనపు రుచి వస్తుంది. పప్పు, పచ్చడి, చపాతీ ఇలా ఏదైనా సరే నెయ్యి లేకుండా తినేందుకు చాలామంది ఇష్టపడరు. వాస్తవానికి రోజూ నెయ్యి తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయి. కానీ కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు మాత్రం నెయ్యిని ఎట్టి పరిస్థితుల్లో తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఆ అనారోగ్య సమస్యలు ఏమిటో ఇప్పుడు చూద్దాం. .వాస్తవానికి నెయ్యిలో ఎన్నో పోషకాలుంటాయి. నెయ్యి మనల్ని ఆరోగ్యంగా ఉంచడంతోపాటు అందాన్ని కూడా పెంచుతుంది. అయితే గుండె, మూత్రపిండాల సమస్యలు ఉన్నవాళ్లు నెయ్యిని ఎక్కువగా వాడొద్దని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే నెయ్యిలో ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయని అంటున్నారు.దేవిధంగా జీర్ణ సమస్యలతో బాధపడేవారు కూడా నెయ్యిని తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గ్యాస్, అజీర్ణం లాంటి సమస్యలతో బాధపడుతున్నవారు నెయ్యిని ఎక్కువగా తినకూడదని అంటున్నారు. జీర్ణ సంబంధ సమస్యలు ఉన్నవాళ్లు నెయ్యిని ఎక్కువగా తింటే ఆ సమస్యలు మరింత ఎక్కువ అవుతాయని హెచ్చరిస్తున్నారు.రక్తపోటు (బీపీ) సమస్యలు ఉన్నవాళ్లు కూడా నెయ్యిని దూరం పెట్టాలని నిపుణలు సలహా ఇస్తున్నారు. నెయ్యిలోని కొవ్వు ఆమ్లాలు రక్తపోటును పెంచుతాయని చెబుతున్నారు. దగ్గు, జలుబు, జ్వరం లాంటి సమస్యలు ఉన్నప్పుడు నెయ్యిని తినకపోవడమే మంచిదని అంటున్నారు.దఇక అధిక బరువు ఉన్నవాళ్లు, బరువు తగ్గించుకునే ప్రయత్నంలో ఉన్నవాళ్లు కూడా నెయ్యికి దూరంగా ఉండాలని చెబుతున్నారు. నెయ్యి ఎక్కువగా తింటే మరింత బరువు పెరిగిపోతారని నిపుణులు అంటున్నారు. నెయ్యిలో కాలరీలు కూడా ఎక్కువగా ఉంటాయని, అందువల్ల బరువు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.మధుమేహం సమస్య ఉన్నవాళ్లు కూడా నెయ్యికి దూరంగా ఉంటేనే మంచిదని నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో ఉండే కొవ్వుల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉందని, కాబట్టి షుగర్ పేషెంట్స్ నెయ్యికి దూరంగా ఉండాలని అంటున్నారు.

# దానిమ్మ పండ్లను తిన్న తరువాత తొక్కను పడేయకండి..

ద



దానిమ్మ పండ్లు చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా ఎరుపు రంగులో దర్శనమిస్తుంటాయి. ఈ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. దానిమ్మ పండ్లను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. కొందరు జ్యూస్ తాగేందుకు ఇష్టం చూపిస్తారు. దానిమ్మ పండ్లను తినడం వల్ల మనకు అద్భుతమైన లాభాలు కలుగుతాయి. పలు వ్యాధులను నయం చేసే శక్తి దానిమ్మ పండ్లకు ఉంటుంది. అయితే దానిమ్మ పండ్లు మాత్రమే కాదు, దాని తొక్క కూడా మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. దీన్ని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా తొక్కను ఎండబెట్టి పొడి చేసి దాన్ని కూడా ఉపయోగించుకోవచ్చు. ఇలా దానిమ్మ తొక్కను వాడితే ఎన్నో లాభాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దానిమ్మ తొక్కలతో పలు చిట్కాలను పాటించడం వల్ల వ్యాధులను నయం చేసుకోవచ్చని అంటున్నారు.

వాపులు, నొప్పులకు..దానిమ్మ తొక్కలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. దానిమ్మ గింజల కన్నా అధిక మొత్తంలో యాంటీ ఆక్సిడెంట్లు దాని తొక్కలోనే ఉంటాయి. ముఖ్యంగా ఈ తొక్కలో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించడంలో సహాయం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా శరీరంలో అంతర్గత వాపులు తగ్గిపోతాయి. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. నాడీ సంబంధ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ పండు తొక్కలో బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. శరీరంలో ఉండే వాపులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. శరీరంలోని నొప్పులు తగ్గిపోతాయి. కండరాల నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.గుండె ఆరోగ్యానికి..దానిమ్మ పండు తొక్కలో యాస్ట్రింజెంట్ గుణాలు ఉంటాయి. ఈ తొక్కలో టానిన్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి పేగులు, జీర్ణాశయం గోడల మ్యూకస్ పొరను రక్షిస్తాయి. దీంతో విరేచనాల నుంచి ఉపశమనం లభిస్తుంది. పొట్ట, పేగుల్లో ఉండే సూక్ష్మ క్రిములు నశిస్తాయి. మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.



# క్రాన్ బెర్రీలను తినడం వల్ల ఎన్ని లాభాలు ఉన్నాయో తెలుసా..?

మనకు తినేందుకు అనేక రకాల పండ్లు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో క్రాన్ బెర్రీలు కూడా ఒకటి. చూసేందుకు ఎరుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా ఈ పండ్లు మనకు దర్శనమిస్తాయి. అయితే మార్కెట్‌లో ఈ పండ్లు మనకు ఏడాది పొడవునా లభించినా చాలా మంది ఈ పండ్లను అంతగా తినరు. ధర ఎక్కువ ఉంటాయన్న కారణం చేత ఈ పండ్లను చాలా మంది తినరు. కానీ క్రాన్‌బెర్రీలు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ పండ్లను తింటే అనేక పోషకాలను పొందవచ్చు. మనకు కలిగే పలు వ్యాధులను నయం చేయడంలో క్రాన్ బెర్రీలు ఎంతగానో సహాయం చేస్తాయి. ఒక కప్పు క్రాన్ బెర్రీలను తింటే సుమారుగా 46 క్యాలరీల శక్తి లభిస్తుంది. ఈ పండ్లలో 87 శాతం నీరే ఉంటుంది. 12 గ్రాముల పిండి పదార్థాలు, 4 గ్రాముల ఫైబర్, 0.4 గ్రాముల ప్రోటీన్లు, 0.1 గ్రాము కొవ్వు ఉంటాయి. అలాగే విటమిన్లు సి, కె1, ఇ, బి1, బి2, బి3, బి6, మాంగనీస్, కాపర్, పొటాషియం, ఐరన్ తదితర పోషకాలు ఈ పండ్లలో సమృద్ధిగా ఉంటాయి. మూత్రాశయ సమస్యలకు..మూత్రాశయ సమస్యలు ఉన్నవారికి క్రాన్ బెర్రీలు ఎంతగానో మేలు చేస్తాయి. ఈ పండ్లను తింటే మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. మూత్రం ధారాళంగా వస్తుంది. మూత్రం సాఫీగా జారీ అవుతుంది. క్రాన్ బెర్రీలను తినడం వల్ల నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. క్రాన్ బెర్రీలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఆంథో సయనిన్స్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులను తగ్గిస్తాయి. అలాగే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను సైతం నియంత్రణలో ఉంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే కొలెస్ట్రాల్ కరిగిపోతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు.జీర్ణ వ్యవస్థకు..క్రాన్ బెర్రీలను తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణాశయం, పేగుల క్యాన్సన్ రాకుండా అడ్డుకుంటుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలు రాకుండా చూస్తుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణాశయంలో ఉండే పురుగులు, ఇతర సూక్ష్మ క్రిములు సైతం నశిస్తాయి. క్రాన్ బెర్రీలలో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయి. ఈ పండ్లలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. దీంతో క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు. క్రాన్ బెర్రీలను తినడం వల్ల విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభించి రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.నొప్పులు, వాపులకు..క్రాన్ బెర్రీలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో ఏర్పడే వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ పండ్లను తింటే మెటబాలిక్ ప్రక్రియ మెరుగు పడుతుంది. క్యాలరీలు సరిగ్గా ఖర్చవుతాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. క్రాన్ బెర్రీలను రోజుకు ఒక కప్పు మోతాదులో తినవచ్చు. వీటి జ్యూస్ అయితే రోజుకు 200 ఎంఎల్ మోతాదులో తాగాల్సి ఉంటుంది. మార్కెట్‌లో మనకు క్రాన్ బెర్రీలు డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ అందుబాటులో ఉంటున్నాయి. కనుక ఈ పండ్లను అయినా సరే తినవచ్చు. ఇలా క్రాన్ బెర్రీలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# పిస్తా పప్పును అసలు రోజుకు ఎంత పరిమాణంలో తినాలి..?



ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ అన్ని పోషకాలు కలిగిన ఆహారాలను తినాలన్న విషయం అందరికీ తెలిసిందే. పోషకాహారాల విషయానికి వస్తే నట్స్ ఎంతో ప్రాధాన్యతను చోటు చేసుకున్నాయి. చాలా మంది నట్స్‌ను తింటుంటారు. వాటిల్లో పిస్తా కూడా ఒకటి. అయితే వీటిని రోజుకు ఎన్ని తినాలి.. ఎంత పరిమాణంలో వీటిని తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయి.. అన్న వివరాలు చాలా మందికి తెలియవు. పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం పిస్తాపప్పును రోజుకు గుప్పెడు మోతాదులో తినవచ్చు. అంటే సుమారుగా 30 గ్రాములు అన్నమాట. గుప్పెడు పిస్తాపప్పును తింటే సుమారుగా 160 క్యాలరీల శక్తి లభిస్తుంది. ఆరోగ్యకరమైన కొవ్వులు 13 గ్రాములు, ప్రోటీన్లు 6 గ్రాములు, పిండి పదార్థాలు 8 గ్రాములు లభిస్తాయి. ఫైబర్ 3 గ్రాముల వరకు లభిస్తుంది. పిస్తా పప్పులో విటమిన్ బి6, బి1, కె, ఇ అధికంగా ఉంటాయి. మాంగనీస్, కాపర్, ఫాస్ఫరస్, పొటాషియం, మెగ్నిషియం, ఐరన్, జింక్, సెలీనియం అధికంగా ఉంటాయి.

గుండె ఆరోగ్యానికి..పిస్తా పప్పులో మోనో అన్‌శాచురేటెడ్, పాలి అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఈ పప్పులో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. ఈ పప్పులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంతోపాటు రక్త నాళాల్లో ఏర్పడే వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. పిస్తా పప్పు గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ పప్పును తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక ఈ పప్పును తింటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి పిస్తా పప్పు ఎంతగానో మేలు చేస్తుంది. దీంతో షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు.

బరువు తగ్గేందుకు..పిస్తా పప్పులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. ఫైబర్ కారణంగా మలబద్దకం తగ్గుతుంది. పిస్తా పప్పు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తుంది. ఈ పప్పును తింటే జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ సమస్యలను తగ్గించుకోవచ్చు. పిస్తాపప్పులో క్యాలరీలు అధికంగా ఉంటాయి. అయినప్పటికీ ఈ పప్పును తింటే బరువు పెరగరు. పైగా ఇందులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ బరువును తగ్గిస్తాయి. పిస్తా పప్పును తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్నవారు పిస్తాపప్పును రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది.కంటి ఆరోగ్యానికి..పిస్తాపప్పు కంటి ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తుంది. దీన్ని తింటే అనేక యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. ఈ పప్పులో లుటీన్, జియాజాంతిన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. రెటీనాను సంరక్షిస్తాయి. దీంతో వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే కంటి చూపు సైతం మెరుగు పడుతుంది. ఈ పప్పులో అధికంగా ఉండే విటమిన్ బి6, జింక్, కాపర్ శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ వ్యాధుల నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి సమస్యలు త్వరగా తగ్గుతాయి. పిస్తా పప్పును తింటే శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించవచ్చు. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. దీంతో వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. ఇలా పిస్తా పప్పును ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

## మానేరు డ్యాం గేట్లు తెరుస్తున్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి ఎస్సై దికొండ రమేష్



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 29(అక్షరం న్యూస్)

ఓదెల మండల మానేరు నది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, జాగ్రత్తలు పాటించాలి”ఽ– పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో లోయర్ మానేరు డ్యాం కరీంనగర్ గేట్లు తెరుస్తున్నామని . రమేశ్,సూపరింటెండింగ్ ఇంజనీర్,ఇరిగేషన్ సర్కిల్ నెంబర్ 2, కరీంనగర్ పత్రికాప్రకటన చేయడం జరిగిందనిలోయర్ మానేరు డ్యామ్ ఎగువ ప్రాంతాలలో గత రెండు రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు మరియు మిడ్ మానేర్ రిజర్వాయర్ నుండి వస్తున్న వరద డ్యామ్ లోకి వచ్చి చేరుతుంది దీనితో ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరుగుతుంది. కావున ఈరోజు అనగా తేది. 29. 08.2025 ఉదయం తొమ్మిది నుండి పది గంటల మధ్య సమయంలో స్పిల్వే వరద గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలే అవకాశం ఉన్నందున ప్రాజెక్టు దిగువన ఓదెల మండలంలోని మానేరు నది పరివాహక గ్రామాలైన లిగుంపుల గ్రామం శ్రీ రామభద్ర దేవాలయం దర్శనం కోసం వచ్చే భక్తులు, గుంపుల, ఇందుర్తి బాయమ్మపల్లి రూప్ నారాయణపేట పోత్కపల్లి మడక కనగర్తి కేశవాపూర్ గుండ్లపల్లిలి గ్రామాల ప్రజలు రైతులు రైతు కూలీలు పశువుల కాపరులు చేపలు పట్టేవారు లోతట్టు ప్రాంతాల వారు మానేరునదిని దాటే ప్రయత్నం చేయవద్దని అప్రమత్తంగా ఉండాలని ఎస్సై దీకొండ రమేష్లి తెలియజేశారు.మండలంలో ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## పొత్కపల్లి హైస్కూల్ నందు జాతీయ క్రీడా తెలుగు భాష దినోత్సవ సంబరాలు



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 29(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని పోత్కపల్లి హైస్కూల్ లో జాతీయ క్రీడా దినోత్స వం సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా. విద్యార్థులు ఉపన్యాసాలతో పాటు ఉపాధ్యాయులు ఉపన్యాసాలు అందించారు ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు క్రీడాకారులు మరియు విద్యార్థిని విద్యార్థులు లను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య మాట్లాడుతూ యువతను సన్మార్గంలో నడవాలని మంచి ఫిట్నెస్ ఉండాలని అన్నారు . క్రీడలు మరియు ధ్యాన్చంద్ యొక్క జీవిత చరిత్రను గురించి విద్యార్థులందరికీ వివరించారు అదేవిధంగా జాతీయ తెలుగు దినోత్సవం కూడా నిర్వహించుకోవడం జరిగింది తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని భాషల కన్నా తెలుగు భాష తీయనైనది అని తెలియజేశారు కార్యక్రమం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు

## క్రీడా సామగ్రిఅందజేత



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు29(అక్షరం న్యూస్)

ఓదెల మోడల్ స్కూల్ విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందించిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఓదెల మండలంలోనీ అన్ని పాఠశాలల్లో చదివేటువంటి విద్యార్థులందరికీ మానసిక ఆరోగ్యము, శారీరక ఆరోగ్యము ఉండడం కోసం విద్యార్థులందరికీ క్రీడా సామాగ్రిని మండల పార్టీ. అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి చేతుల మీదుగా అందజేసారు . ఈరోజు జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని మోడల్ స్కూల్ ఓదెలలో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేసారు. అందజేసిన సామగ్రి.రెండు వాలీ బాల్స్,రెండు వాలీ బాల్ నెట్స్,రింగ్ లు, స్కిప్పింగ్ తాళ్ళు,చెస్ బోర్డు లు ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి వై. రమేష్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ. శ్రీనివాస్ మరియు పి.ఈ.టి. కుమార్ మరియు బోధనా బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. విలేఖరులందరికీ ధన్యవాదాలు.

# చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్






ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 29(అక్షరం న్యూస్) శుక్రవారం

ఓదెల ఆదర్శ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు కు ముఖ్యఅతిథిగా హాజరైన సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ఓదెల కోర్టు ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా పాఠశాలకు వచ్చిన న్యాయమూర్తికి ఘనంగా స్వాగతం పలికి కాలువతో సన్మానించి మల్లికార్జున స్వామి చిత్రపటాన్ని బహుకరించిన ఉపాధ్యాయులు అనంతరం విద్యార్థులతో కలిసి సహబంతి భోజనం చేశారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి చట్టాలపై అవగాహన కల్పించారుఈ సందర్భంగా సివిల్ జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ

. విద్యార్థిని విద్యార్థులు చదువుకున్న ప్రాముఖ్యతను, చదువులో ఎలా రాణించాలి, చదువుకుంటే సాధించే విజయాల గురించి వివరిస్తూ సైన్సు,చట్టం పై ,న్యాయ సూత్రాలు పై విచక్షణతో ఉండాలన్నారు.జీవితానికి ఒక లక్ష్యం అంటూ ఉండాలని గుర్తు చేశారు. తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.మొబైల్ ని జాగ్రత్తగా వాడాలన్నారు. అంతేకాక ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించి,సైబర్ క్రైమ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి చదువుతోటే తల్లిదండ్రులకు గౌరవం పెరుగుతుందని అదే మనం ఇచ్చే తల్లిదండ్రులకు పెద్ద వరమని అన్నారు ఏదన్నా సమస్య ఏర్పడినప్పుడు నిదానంగా ఆలోచన చేసి పరిష్కార మార్గం ఆలోచన చేయాలని అంతేకానీ క్షణికావేశంలో తొందరపడితే చాలా నష్టం జరుగుతుందని అలాంటి నష్టం జరగకుండా నిదానంగా సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు అదేవిధంగా పాఠశాలలో ప్రతి విద్యార్థి మంచి పూల మొక్కలు నాటి అందంగా తీర్చిదిద్దాలని అది ఒక తీపి జ్ఞాపకం అని దాన్ని చూసినప్పుడల్లా ఫలాన బ్యాచి ఈ పూల మొక్కల ను నాటారని అది ఒక జ్ఞాపకం గా మిగిలిపోతుందని అదేకాక పాఠశాల ఆవరణం మంచి పూలవనంగా గుర్తుండి పోతుందని అన్నారు ప్రతి ఒక్కరు దీనిపై శ్రద్ధచూపి పాఠశాలలో పూల మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు

పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూజీవిత లక్ష్యం కలిగి నాణ్యమైన విద్యను నేర్చుకోవాలని కోరారు. ఆటలు ఆడడం తో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.

అదేవిధంగా విద్యార్థులు మైనర్లు మోటార్ సైకిల్ నడపరాదని అదేవిధంగా మొబైల్లో రీలు చూసి తమ జీవితాలను అంధకారం చేసుకోకూడదని ఉపాధ్యాయులు చెప్పిన బాటలో నడిచి తమ తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని అంతేకానీ చెడు మార్గంలో వెళ్లి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేయొద్దని గంజాయి మాదకద్రవ్యాలు సైబర్ నేరాలు వాటి పట్ల విద్యార్థినీ విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని ఏదైనా అనుమానం వస్తే సమాచారం పోలీసువారికి అందించాలని అన్నారు

మండల విద్యాధికారి రమేష్ మాట్లాడుతూ రోజు పిల్లలు క్రమం తప్పకుండా బడికి రావాలని లక్ష్యం కలిగి ఉండాలని యూనిఫాంలో ధరించి పుస్తక పఠనం చేయాలని కోరారు. కార్యక్రమం అనంతరం పాఠశాలలో సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జ్ దుర్గం గణేష్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో కోర్టు బార్ అసోసియేషన్స్ మరియు అడ్వకేట్స్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ,న్యాయవాదులు పాల్గొన్నారు.



# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పర్యటన విజయవంతం చేయండి

### చొప్పదండి బీజేపీ సమావేశంలో మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్.

చొప్పదండి/ కరీంనగర్, ఆగస్టు 28 (అక్షరం న్యూస్)

సెప్టెంబర్ మూడవ తేదీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కరీంనగర్ పర్యటిస్తున్న సందర్భంగా చొప్పదండి కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చొప్పదండి రూరల్ మండలం బిజెపి పార్టీ ఇన్చార్జి మాజీ కార్పొరేటర్కొలగాని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ,జెడ్పీటీసీ, సర్పంచ్, వార్డ్ మెంబర్,సింగిల్ విండో డైరెక్టర్,చైర్మన్ వరకు ప్రతి స్థాయిలో బీజేపీ కార్యకర్తలు విజయం సాధించి ప్రాతినిధ్యం వహించాలని,ప్రజలకు నరేంద్ర మోడీ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలు చేరవేయడంలో ముందుండాలని ఇందుకు తగ్గ విధంగా సమయత్తం కావాలని కోరారు టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పట్ల ప్రజలు ఆగ్రహం గా ఉన్నారని స్థానిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సింహభాగం జడ్పీచైర్మన్లు , ఎంపీపీలను గెలుచుకోబోతున్నదని ఆయన జోష్యం చెప్పారు.చొప్పదండిలో గతంలో స్థానిక ఎన్నికలలో మంచి ఫలితాలు సాధించడమే కాకుండా కార్యకర్తలు ప్రజలకు అనేక పనుల్లో చేదోడు వాదోడుగా ఉన్నారని, ఇదే స్ఫూర్తిని ప్రతి కార్యకర్త కొనసాగించి మండల పరిషత్ జిల్లా పరిషత్ సర్పంచి స్థానాలని కైవసం చేసుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎంపీటీసీ ఫోరం మండల మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, దేశాయిపేట సర్పంచ్ గుంట రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గొల్లగట్టయ్య, స్థానిక సంస్థల మండల కన్వీనర్ మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, మావురం సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విలాసగరం అంజయ్య, గన్ను నరసింహారెడ్డి,తాటికొండ కుమార్, జక్కుల శంకర్, అంజయ్య, గుండె వెంకటేష్,ఎడ్ల సురేష్, యముండ్ల రవి, శేఖర్, సింగసాని కనకయ్య, గొల్లపల్లి మునీందర్, దామెర మధుసూదన్ రెడ్డి, ఏనుగు దామోదర్ రెడ్డి, కుక్కల అంజయ్య, గుంట ఐలయ్య , కొమ్ము రమేష్, మడ్డి పరశురాములు, గంగారెడ్డి , తమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె నోటీస్ ఇచ్చిన ...

ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 29(అక్షరం న్యూస్) మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిశీలించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్ ఆధ్వర్యంలో ఓదెల విద్య వనరుల కేంద్రంలో సమ్మె నోటీసు అందించారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుండి రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్నం భోజన నిరవధిక సమ్మెను చేస్తున్నట్టు పేర్కొన్నారు గతంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై జూన్ 30న సమ్మె నోటీసు దాదాపు 60 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వం నుండి కానీ మీ నుండి గాని స్పందన రానందున మీ ద్వారా ప్రభుత్వానికి తెలపడం కోసం చెమ్మె చేస్తున్నామని అన్నారు అదేవిధంగా సెప్టెంబర్ వరకు సమస్య పరిష్కరించకుంటే సమ్మెకు వెళ్తామని మరోసారి మీ ద్వారా ప్రభుత్వానికి తెలియ చేస్తున్నామని కోరారు



ప్రధానమైన డిమాండ్స్ కనీస వేతనం 10000 పెంచాలని

నిత్యవసర వస్తువులు గ్యాస్ మరియు వంట సరుకులు ప్రభుత్వ అంగన్వాడీలకు చేసినట్టు సరఫరా చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్ట్ లను పరిశీలించిన బీ ఆర్ ఎస్ శ్రేణులు

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-29(అక్షరం న్యూస్)

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు శుక్రవారం ముస్తాబాద్ మండల కేంద్రం తో పాటు మండలపరిధిలోని అన్ని గ్రామాల గ్రామపంచాయతీ ఆవరణంలో ఓటర్ లిస్ట్ లను బీ ఆర్ ఎస్ శ్రేణులు పరిశీలించారు మండల కేంద్రం లో ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, ముస్తాబాద్ పట్టణ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఏద్దండీ నర్సింహా రెడ్డి, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు చెవుల మల్లేశం, ముస్తాబాద్ మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్, ఓటర్ లిస్టును పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఓటర్ లిస్ట్ లో కొన్ని మార్పులు చేర్పులు ఉన్నాయి అని తెలిపారు క్షత్ర స్తాయి లో పరిశీలన చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు



# పంది వాగు పై బ్రిడ్జిని నిర్మించండి

- చొప్పదండి మండలం లో శిథిలమైన తారు రోడ్ల ను పునర్ నిర్మించాలి
- సాగునీటి సమస్యలు తీర్చాలి
- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి /కరీంనగర్, ఆగస్టు 29 (అక్షరం న్యూస్) చొప్పదండి మండలంలోని స్థానిక సమస్యలపై భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు చొప్పదండి మండల తహసిల్దార్ నవీన్ కుమార్ కి వినతిపత్రం సమర్పించారు.



చొప్పదండి మండలంలోని ఏకైక వాగు పంది వాగు కొద్దిపాటి వర్షానికి ఉప్పొంగుతూ ఆర్నకొండ మీదుగా మండలంలోని వివిధ గ్రామాలైన రాగంపేట రేవెల్లి, పెద్ద కుర్మపల్లి దేశాయిపేట తదితర గ్రామాలకు రవాణా సౌకర్యం నిలిచిపోవడంతో పాటు ప్రయాణీకులు ప్రమాదానికి గురై మృత్యువాత పడే అవకాశం ఉందని తక్షణం పంది వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.మండలంలోని అర్నకొండ నుండి మల్యాల వెళ్లే రోడ్డు, రుక్మాపూర్ నుంచి కాట్నపల్లి, పునర్ నిర్మించాలని

భూపాలపట్నం-వెదురుగట్ట , చొప్పదండి - మంగళపల్లి , రుక్మాపూర్ నుంచి చాకుంట వయా ఫకీర్ పేట , చాకుంటా నుంచి వెదురుఘట్ట, సమ్మక్క పల్లి నుండి ఆర్నకొండ రోడ్డు నిర్మించాలని కోరారు.అదేవిధంగా వరద కాలువ నుంచి చొప్పదండి మండలంలోని మెట్ట ప్రాంతాలైన గుమ్లాపూర్, కాట్నపల్లి, సాంబయ్య పల్లి చిట్యాలపల్లి మంగళపల్లి తదితర గ్రామాలకు కాలువల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని , రేవేల్లి రాగంపేట మినీ ట్యాంక్ బండ్ రిపేరు చేయడమే కాకుండా, ఎల్లంపల్లి నీటితో రెవెల్లి రాగంపేట కుంటలు చెరువు లకు షష్ట నీటి సౌకర్యం కల్పించాలని వివిధ గ్రామాలలోని కాలువలను పునరుద్ధరించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అర్నకొండ, చొప్పదండి గ్రామాలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయాలని లబ్ధిదారులు వర్షాలకు గుడు లేక నానా కష్టాలు పడుతున్నారని డబల్ బెడ్ రూములు పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు.

గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పూర్తిగా అడగంటి వర్షాలకు డెంగ్యూ తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని నివారణ చర్యలు చేపట్టేలా పంచాయతీ అధికారులను ఆదేశించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.


ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, దేశాయిపేట సర్పంచ్ గుంట రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గొల్లగట్టయ్య, స్థానిక సంస్థల మండల కన్వీనర్ మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, మావురం సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విలాసగరం అంజయ్య, గన్ను నరసింహారెడ్డి,

తాటికొండ కుమార్, జక్కుల శంకర్, అంజయ్య, గుండె వెంకటేష్,ఎడ్ల సురేష్, యముండ్ల రవి, శేఖర్, సింగసాని కనకయ్య, గొల్లపల్లి మునీందర్, దామెర మధుసూదన్ రెడ్డి, ఏనుగు దామోదర్ రెడ్డి, కుక్కల అంజయ్య, గుంట ఐలయ్య , కొమ్ము రమేష్, మడ్డి పరశురాములు, గంగారెడ్డి , తమ్మిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న బాల సాహిత్యం..నేడు బంధన్ కల్ బడి పిల్లల కథలు

### మామిడి పండ్ల గంప ఆవిష్కరణ

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-29(అక్షరం న్యూస్) నేడు బాలల కోసం పెద్దలు రాసిన పుస్తకాలే కాకుండా పిల్లలు తమకోసం రాసిన అనేక పుస్తకాలు ఆవిష్కరించబడుతున్నాయి. ఒకప్పుడు బాలసాహిత్యం రాసే వారి సంఖ్య పరిమితంగా ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత బాల సాహిత్యానికి పెద్ద పీట వేయబడింది. హైదరాబాదులో నిర్వహించిన తెలుగు మహాసభలలో బాల సాహిత్యం జయహో అన్నంతగా కొనసాగింది. అనేకమంది బాలల కథా రచయితలు శరవేగంగా కథలు, గేయాలు వంటి మొదలగు ప్రక్రియలలో అనేక పుస్తకాలు రాస్తున్నారు. ఇవాళ బాల సాహిత్యం అనుకున్నంత విధంగా అందుబాటులో ఉంది. కాకపోతే విద్యార్థులకు కొంత చేరువలో లేదని అభిప్రాయం కూడా ఉంది. అనేక పాఠశాలల్లో బాలసభలు, బాల కవి సమ్మేళనాలు జరుగుతుండడం గొప్ప పరిణామం. ఒక రకంగా చెప్పాలంటే బాల సాహిత్యం మూడు పూలు ఆరు కాయలు వర్ధిల్లుతుందని చెప్పవచ్చు. ఈ క్రమంలో ముస్తాబాద్ మండలం బంధానకల్ పాఠశాల లో 23కథలతో మామిడి పండ్ల గంప అనే పేరుతో బడిపిల్లల రచన ఆవిష్కరణ గొప్ప విషయం, 10. సంవత్సరాల క్రితం



బందనక కల్ భాలకవిత్వం

ఏర్పాటు చేసి పిల్లలో ఉన్న సృజనాత్మకతను వెలుగు తీశారు రెండు తెలుగు రాష్ట్రాలు 525 పైగా.. దశాబ్దంలో......కథలు. కవిత్వం లేఖలు వ్యాసం ఆత్మ కథ యాత్రా చరిత్ర శతకాలు. మొదలైన వివిధ ప్రక్రియ లు.......పాఠ్యాంశంలో ఒక భాగంగా...భాష సాహిత్యం పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలనీ...పఠనాసక్తి గరపెల్లి అశోక్ ముందు ఉండి ప్రోత్సాహం ..ఉపాధ్యాయుల కృషి తల్లి తండ్రుల ప్రోత్సాహం. దాతల సహకారం విద్యా దికారుల సలహాలు.......పిల్లలు అనేక పోటీలో బహుమతులు.....

: భాష వస్తువు ప్రక్రియ లక్షణాల కంటే పిల్లల ఆలోచనలకు అక్షర రూపం ఇవ్వాలని. ప్రోత్సహించడం...తో గతంలో జాంపండ్లు. బంగారు నెలవంకలు తీరొక్కపూలు పెద్ద బడి సంకలనాలు వెలువడినవి..ముస్తాబాద్ విద్యార్థి లోకం బానుప్రసాద్ కథ మహారాష్ట్ర తెలుగులో పాఠం సేంద్రియ సేద్యం మొదలైన సంకలనాల తో పాటు పిల్లల ఆలోచన లకు అక్షర రూపం ఇవ్వడం బాల సాహిత్యం ముందుకు పోతుంది బాల కథా సౌరభం బాలల్లో మార్పు తీసుకు వస్తుందని ఆశిద్దాం.

# కుర్మపల్లి లో రూ. 33 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం..

- గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి..
- పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..
- కుర్మపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం..
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..



పెద్దపల్లి రూరల్ ఆగస్టు 29 అక్షరం న్యూస్‌బీ పెద్దపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలో పనుల జాతరలో భాగంగా శుక్రవారం రూ. 33 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసి అనంతరం ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి పనులు ప్రారంభించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు..ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ అన్నారు. పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ ముందుకు సాగిస్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పని చేస్తానని చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తాను బలపరిచిన అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, హౌజింగ్ ఏఈ లక్ష్మణ్, పంచాయితీ కార్యదర్శులు రజిత, ఝాన్సీ, సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## మతసాహార్ధానికి ప్రతీకగా నిలిచిన బి.మొహమ్మద్ ( హజ్జీ)




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు29 /అక్షరం న్యూస్ : మరోసారి మతసౌహార్దానికి నిదర్శనంగా నిలిచింది. గోదావరి తీరంలోని ఈ పట్టణం ఎప్పటి నుంచో భక్తి, మానవత్వానికి చిరునామాగా ఉంది. తాజాగా పట్టణానికి చెందిన మొహమ్మద్ ఆసాద్ హజ్జీ భద్రాద్రి మహారాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపానికి వచ్చి వినాయక స్వామి దర్శనం చేశారు. ఆయన పూజా కార్యక్రమాలలో పాల్గొని రూ. 5,116 గణేష్ చందా అందించడం ద్వారా ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆసాద్ హజ్జీ ఈ చర్యతో హిందూ%-%ముస్లిం సోదరభావానికి ఒక కొత్త దిశ చూపించారు. మతాల మధ్య విభజనల కంటే మానవత్వమే గొప్ప మతమని గుర్తుచేశారు. ఈ సందర్భంగా మండపం హిందూ ముస్లిం భాయ్‌భాయ్ నినాదాలతో మార్మోగింది. భద్రాద్రి మహారాజ్ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి సన్మానించారు. మతపరమైన సంప్రదాయాలను గౌరవించడం, ఇతరుల పండుగలలో భాగస్వామ్యం కావడం సమాజంలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పరుస్తుందని ఈ సంఘటన మరోసారి స్పష్టం చేసింది. భద్రాచలంలో జరిగిన ఈ సంఘటన ఒక పట్టణానికి మాత్రమే కాకుండా దేశమంతటికీ ఆదర్శం కావాలని. ఐకమత్యమే భారతీయ సంస్కృతి అని ఆచరణలో చూపించిన సంఘటనగా పలువురు ప్రముఖులు తెలియజేశారు.

## తెలుగు విభాగం ఆధ్వర్యంలో ' గిడుగు రామమూర్తి జయంతి



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు29 /అక్షరం న్యూస్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలల తెలుగు విభాగం ఆధ్వర్యంలో ' గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించి తెలుగువ్యవహారిక భాషాదినోత్సవమును ఘనంగా నిర్వహించినారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ జాన్ మిల్టన్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి సేవలను కొనియాడారు. వ్యవహారిక భాషా పరిపుష్టికై గిడుగు చేసిన కృషిని వివరించారు. అక్షత వహించిన తెలుగు విభాగాధిపతి డా౹౹ కపిల భారతి మాట్లాడుతూ సవర భాషకోసం, వాటి చేసిన అవిశ్రాంత పోకాటం గూర్చి వివరించారు. కళాశాల వైస్ అన్సిసావ్ కవీల మాట్లాడుతూ తెలుగు భాషా గొప్పతనం జౌన్నవ్యల గురించి విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమములు విద్యార్థులు గిడుగు చేసిన భాషా సేవ గుచ్చి ప్రసంగించారు. ఈ కార్యక్రమములు కళాశాల అకడమిక్ కో- ఆర్డినేటర్ హేమజ తెలుగు దధ్యాసకులు రాంబాబు. డా౹౹ సుబ్బరాజు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమం ని విజయవంతం చేశారు.


## ద్వారకా నగర్ కాలనీ నందు మహిళలు భక్తి భావంతో కుంకుమ పూజలు





భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 29 /అక్షరం న్యూస్ : వినాయకచవితి వేడుకలను పురస్కరించుకొని భద్రాచలం పట్టణంలో ద్వారకా నగర్ కాలనీ నందు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మూడో రోజు ప్రత్యేక పూజా కార్యక్రమంలో భాగంగా మహిళలు భక్తి భావంతో కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వినాయకుడికి ప్రత్యేక అలంకరణలు, నైవేద్యాలు సమర్పించగా, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఉత్సవ కమిటీ సభ్యులు

# మొదటి ప్రమాద హెచ్చరిక జారీ.. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.


GODAVARI FLOODS-2025

FAX/MAIL MESSAGE

TO : THE COLLECTOR & DISTRICT MAGISTRATE, BHADRADRI KOTHAGUDEM.

INFORM : THE PROJECT OFFICER, ITDA, BHADRACHALAM

FROM : THE SUB COLLECTOR BHADRACHALAM.

RC.NO. E/ 593 /2025, DATED:29-08-2025 AT 07:22 PM

GODAVARI FLOODS 2025() BHADRADRI KOTHAGUDEM DISTRICT() BHADRACHALAM DIVISION & MANDAL () THE PRESENT WATER LEVEL REACHED 43' FEET (FORTY THREE FEET) ON 29-08-2025 AT 07:22 PM () FIRST WARNING ISSUED() FORECAST INDICATES FURTHER RISE () ALL THE FLOOD DUTY OFFICERS TAKE ACTION AS PER THE GODAVARI FLOOD MANUAL ()

SUB COLLECTOR, BHADRACHALAM

COPY TO:
THE SUPERINTENDENT OF POLICE, BHADRADRI KOTHAGUDEM AND CIRCLE INSPECTOR (COMMUNICATIONS).
THE ASSISTANT SUPERINTENDENT OF POLICE, BHADRACHALAM.
THE REVENUE DIVISIONAL OFFICER, KOTHAGUDEM.
THE SUB-DIVISIONAL POLICE OFFICER, MANUGURU.
THE TAHSILDAR, CHARLA, DUMMUGUDEM, BHADRACHALAM, PINAPAKA, MANUGURU, ASWAPURAM, BURGAMPAD.
THE DISTRICT PUBLIC RELATIONS OFFICER, BHADRADRI KOTHAGUDEM
THE SUB-INSPECTOR OF POLICE, CHARLA, DUMMUGUDEM, BHADRACHALAM, PINAPAKA, MANUGURU, ASWAPURAM, BURGAMPAD.
ALL CONTROL ROOMS AND SUB-CONTROL ROOMS.
ALL SECTORAL OFFICERS.

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 29 /అక్షరం న్యూస్ : శక్రవారం సాయంత్రం 07.22 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 43.00 అడుగులకు చేరుకున్నది . ప్రస్తుతం 9,32,288 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో గోదావరిలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.గోదావరి నది పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు . వరద పరిస్థితులను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నదని, ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు.ప్రజలు రక్షణ చర్యల్లో సహకరించాలని, అధికారుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ కోరారు. అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్ నెంబర్లకు సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఓపెన్ జిమ్ పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 29 /అక్షరం న్యూస్ : పట్టణంలోని జూనియర్ కాలేజీ గ్రౌండ్లో ఓపెన్ జిమ్ పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు, మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ అర్చన పూజా కార్యక్రమం.



మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 29/అక్షరం న్యూస్ :-కేసముద్రం మున్సిపాలిటీ అమినాపురం గ్రామం బీసీ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా కుంకుమార్చన పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో కొనకటి మధు- ఉమా దంపతులు కుమారుడు -కూతురు, ఈక్షిత,ఇవాంఛిత పాల్గొని కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొన్నారు.మరియు కాలనీలో ఉండబడే మహిళ మణులు పెద్ద సంఖ్యలో కుంకుమార్చన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కరీంనగర్ /చిగురుమామిడి /ఆగస్టు 29 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలంలోని రామంచ గ్రామానికి చెందిన పులి నారాయణ (60) రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయం కాగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై ఆర్ సాయికృష్ణ తెలిపారు. నారాయణ ఈనెల 22న ద్విచక్ర వాహనంపై ముల్కనూరు నుండి రామంచకు వెళుతుండగా రామంచ క్రాస్ రోడ్డు వద్ద, కారు నారాయణకు ఢీకొనడంతో తలకు తీవ్ర గాయమైంది. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందగా, మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై సాయి కృష్ణ కేస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మోడల్ స్కూల్ లో జాతీయ క్రీడా దినోత్సవం



కరీంనగర్/ చిగురు మామిడి /ఆగస్టు 29 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం లోని చిన్న ముల్కనూర్, మోడల్ స్కూల్ లో మేజర్ ధ్యాన్ చంద్ సేవలకు గుర్తుగా ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం ను నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆర్ రమ్య యాదవ్ పర్యవేక్షణలో గేమ్స్ మరియు స్పోర్ట్స్ కాంపిటీషన్ ను నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి హర్జిత్ కౌర్ మాట్లాడుతూ ఆటలు ఆడటం ద్వారా శారీరక సామర్థ్యం తో పాటు. క్రమశిక్షణ, టీం వర్క్, నాయకత్వ లక్షణాలు విద్యార్థులలో అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -29(అక్షరం న్యూస్ )

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంగా బీ ఆర్ ఎస్ ఇంచార్జ్ బుర్ర నారగౌడ్ శుక్రవారం గూడెం గ్రామం లో బీ ఆర్ ఎస్ శ్రేణులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘనవిజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ప్రతి ఒక్కరితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. అలాగే, గతంలో బీఆర్ఎస్ పార్టీ పాలనలో అమలైన పథకాలు, గ్రామాల్లో అభివృద్ధి కోసం తీసుకున్న చర్యలను గుర్తుచేయాలన్నారు.స్థానిక స్థాయిలో పార్టీ బలోపేతానికి అవసరమైన కార్యాచరణపై ప్రధానంగా చర్చించామని తెలిపారు ఈ కార్యక్రమం లో మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, మాజీ ఉప సర్పంచ్ శాడ శ్రీనివాస్ , ఈడుగురాల సంతోష్,గౌడ్, అక్షయ్ గౌడ్ , బొప్ప శ్రీధర్ మాజీ ఎంపీటీసీ,బాలమల్లు, నిరంజన్, వెంకన్న, బట్టు తిరుపతి, కుర్ర సావిత్రి,రాజు కిషన్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా యువ సామ్రాట్ అక్కినేని జన్మదిన వేడుకలు.




కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 29/అక్షరం న్యూస్:

యువ సామ్రాట్ అక్కినేని నాగార్జున 66వ జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్లో డాన్ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, యువ సామ్రాట్ అక్కినేని నాగార్జునకు వీరాభిమాని అయిన డాన్ రమేష్ మాట్లాడుతూ, సినిమా ఇండస్ట్రీలో నూతన డైరెక్టర్లను ప్రోత్సహించడంలో అక్కినేని నాగార్జున ముందు ఉంటాడని అలాగే రానున్న రోజుల్లో మంచి సినిమాల్లో నటిస్తూ గొప్ప పేరు ప్రతిష్టలు పొందాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాల్లో ఉండాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నాగర్జున ఫ్యాన్స్ డాన్ రమేష్, అంజి, పొనగంటి సురేష్ (జెమిని), అన్నపూర్ణ థియేటర్ మేనేజర్ తాటిపల్లి సునీల్ కుమార్, ఎ ఎల్కపల్లి రాజేష్, రామంచ శ్రీకాంత్, కుమార్, ప్రశాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం సత్తయ్య గౌడ్ 15వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు




కరీంనగర్/ఇల్లందకుంట/ఆగస్టు 29/అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ 15వ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ ని పున్నం సత్తయ్య గౌడ్ ఘాట్ దగ్గర సత్తయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు.అనంతరం కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు ,మానకొండూరు శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల మరణించగా శుక్రవారం రోజున అలుగునూర్ శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సూర్య, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు రేణుక శివకుమార్ యూత్ నాయకులు సందీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.జజజజజజజజజజజజజ

## మృతురాలి కుటుంబానికి సగర సంఘం జిల్లా కమిటీ పరామర్శ



కరీంనగర్/వీణవంక/ ఆగస్టు 29/అక్షరం న్యూస్:

వీణవంక మండల కేంద్రానికి చెందిన కంజుల స్వరూప ఇటీవల మృతి చెందింది. కాగా విషయం తెలుసుకున్న కరీంనగర్ జిల్లా సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాసు సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టరాజు సగర, జిల్లా కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి సగర తదితర నాయకులు శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కాగా ఈ కుటుంబానికి 50 కేజీల బియ్యం, నూనె ప్యాకెట్లు అందజేశారు. వారి వెంట సగర సంఘం నాయకులు బొడిపెల్లి కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 29/అక్షరం న్యూస్:

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ పి.జి. కళాశాలలో శుక్రవారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ డా.బి రమేష్ అధ్యక్షతన తెలుగు అధ్యాపకురాలు డా.ఎం శ్యామల ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కొద్దిమంది వరకే పరిమితమైన చదువును అందరికీ అందుబాటులోనికి తెచ్చిన వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు,భాషలెన్ని నేర్చుకున్నా భావోద్వేగాలను వ్యక్తం చేయడానికి మధురమైన తెలుగు భాషకు సాటేది లేదని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్ ఓ కుమార్ మాట్లాడుతూ తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోనికి తీసుకువచ్చి నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న మాధుర్యాన్ని తెలియజేసిన మహనీయులు గిడుగు అని అన్నారు. తెలుగు అధ్యాపకురాలు డా. ఎం. శ్యామల మాట్లాడుతూ తెలుగు భాషా ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్య తెలుగు మాధ్యమం అందుబాటులో ఉండాలని, ప్రభుత్వం జారీచేసే జీవో లు, ఉత్తర్వులు, వెబ్ సైట్లు, సమాచారం అన్ని తెలుగులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కో-ఆర్డినేటర్ డా.కె. రాజేంద్రం, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా.కె గణేష్, ఉమాకిరణ్, డా. కె. మాధవి, రాజ కుమార్, ఎంబడి రవి, శ్రీనివాస్ రెడ్డి, రవిందర్, మమత, రవిప్రకాష్, శ్రీనివాస్, సుశ్మ, శ్రీనివాస్, రమేష్, సాయికుమార్, శివకృష్ణ మరియు అధ్యాపకేతర బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలుఢీకొని పలువురికి గాయాలు

కరీంనగర్/ఇల్లందకుంట/ఆగస్టు 29/అక్షరం న్యూస్:ఇల్లందకుంట గ్రామ శివారులో ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని పలువురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళ్తే జమ్మికుంట నుండి మల్యాల మీదుగా వంగపల్లి గ్రామానికి వెళ్తున్న అల్లా శ్రీనివాస్ రెడ్డి, గట్టు తిరుపతి, తమ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టగా పలువురికి గాయాలయ్యాయి. వాహనాన్ని అజాగ్రత్తగా అతివేగంగా నడపడం వల్లనే వాహనాలు ఢీకొని గాయాలు గాయని అల్లా శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు ఇయ్యగా ఇల్లందకుంట ఎస్సై క్రాంతికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న గణేశ్ నవరాత్రోత్సవాలు



- ‘విభిన్న రూపుల్లో అలరిస్తున్న విఘ్ననాయకులు
- ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -29(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల పరిధిలో గణేశ్ నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మండలపరిధి గ్రామలలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు కుంకుమ పూజలు నిర్వహించారు.ఉదయం, రాత్రివేళ్లలో స్వామివారికి పులిహోర, పాయసం నైవేద్యంగా సమర్పిస్తున్నారు. మండల కేంద్రం లోరంగు రంగు వినాయకుల ప్రతిమలకు ఏ మాత్రం తీసిపోకుండా స్నేహ శీల యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణపయ్య అందరినీ ఆకర్షిస్తున్నాడు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణనాథుడిని నెలకొల్పినట్లు యూత్ సభ్యులు తెలిపారు. మండల కేంద్రం లో ని శివ కేశవ ఆలయ ములో ఆర్య వైశ్య సంఘము ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి వద్ద మహిళా లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ హరతులు ఇచ్చి గణపతి కి మొక్కులు తీర్చుమని కొలిచారు.మండల కేంద్రం లోని శివ కేశవ గల్లీ వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తుల కు ప్రసాదం వితరణ చేశారు



## ప్రతి ఒక్కరు వ్యక్తిగత భీమా చేసుకోవాలి

**సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ ధారా సింగ్ నాయక్**



జనగామ జిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) ఆగస్టు 29 :
ప్రతి ఒక్కరు వ్యక్తిగత భీమా చేసుకోవాలని భవిష్యత్తులో వారి కుటుంబానికి చేయూత అందించాలని హైదరాబాద్ జోనల్ హెడ్ ధారాసింగ్ నాయక్ అన్నారు శుక్రవారం మండలంలోని కంచనపల్లి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన జన సురక్ష సచ్యురేషన్ క్యాంపడంలో పాల్గొని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత భీమా చేసుకోవాలని సూచించారు అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తక్కువ ప్రీమియంతో కూడిన %ూవీజీజీద్-436/-ూమీద్%-20/- రూపాయలు వార్షిక ప్రీమియంతో భీమాలు చేసుకోవాలన్నారు అదేవిధంగా అటల్ పెన్షన్ యోజన సుకన్య సమృద్ధి యోజన పథకాలను కూడా వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో బి కృష్ణమోహన్ వరంగల్, రీజినల్ హెడ్,ప్రాంతీయ కార్యాలయం వరంగల్ ,సాయికుమార్ చీఫ్ మేనేజర్, ఎండి ముస్తఫా చీఫ్ మేనేజర్, యు ప్రవీణ్ కుమార్, సిబిఐ బ్రాంచ్ మేనేజర్ వేణుమాధవ్ తదితర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు

## వినాయక నిమజ్జన సమయంలో గణేష్ మండపాల నిర్వహణ కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలి.



హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ

కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 29/అక్షరం న్యూస్:
జమ్మికుంట పట్టణ లో గల గణేష్ నిమజ్జనం చేసే నాయిని చెరువు పరిసరాలను జమ్మికుంట పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో హుజురాబాద్ డివిజన్ ఏసిపి శ్రీనివాస్ జీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ గణేష్ నిమజ్జన సమయంలో నిర్వహణ కమిటీ సభ్యులు ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాయిని చెరువు యొక్క పరిసర ప్రాంతాలను పరిశీలించి సిబ్బందికి భారీ గేట్లు ఏర్పాట్లు, అదేవిధంగా ట్రాఫిక్ నియమ నిబంధన పైన ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ నాగరాజ్, పోలీసు సిబ్బంది, అధికారులు, జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ , మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము, చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎన్ టి పి సి ఎం డి




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
భారతదేశంలోని ప్రముఖ విద్యుత్ ఉత్పత్తి కంపెనీలలో ఒకటైన ఎన్ టి పి స ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గుర్దీప్ సింగ్ శుక్రవారం తన దార్శనిక నాయకత్వం మరియు దేశ నిర్మాణం పట్ల నిబద్ధతకు గుర్తింపుగా వ్యక్తిగత నాయకత్వ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు.ఈ అవార్డును రాష్ట్రపతి ద్రౌపతి ప్రదానం చేశారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో జరిగిన స్కోప్ ఎమినెన్స్ అవార్డుల కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అవార్డు అందజేశారు.

# ఏఐసిటియు కార్మిక సంఘం సభ్యుల ముఖ్య సమావేశం

మహబూబాబాద్/కేసముద్రం /ఆగస్టు 29/అక్షరం న్యూస్ :-కేసముద్రం మండల కేంద్రంలో ఏఐసీటియు కార్మిక సంఘం సభ్యుల సమావేశం గుగులోతు లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది.ఈనాటి సమావేశం నకు ముఖ్య అతిథులుగా ఏఐసీటియు జిల్లా అధ్యక్షులు వేముల వీరేష్,ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్నలు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ వైఫల్యాలను విమర్శిస్తూ కాలం వెల్లదీస్తుందని అసంఘటితరంగా కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. అసంఘటితరంగా కార్మికు లు యగు హమాలి లు,టాటా ఏసీ,అశోక్ లేలాండ్ డ్రైవర్స్ కార్మికులు,ఆటో డ్రైవర్స్ కార్మికులు,రిక్షా కార్మికుల కు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సమగ్ర చట్టం చేయాలని అదేవిధంగా భవన నిర్మాణ కార్మికులకు పని పరికరాలు ఇవ్వాలని, పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట వండే కార్మికులకు ఉచిత గ్యాస్ ఇవ్వాలని,చేయూత పథకంలో భాగంగా వృద్ధాప్య,వితంతు, వికలాంగులకు కొత్త పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకురావడం



జరిగిందని కానీ ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయలేదని వారన్నారు.కాబట్టి సెప్టెంబరు 10వ తేదీన ఉప్పరపల్లి గ్రామం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర చేపడతామని వారు తెలియజేశారు. వీటి సాధన కొరకు సమరశీల పోరాటాలు చేపడతామని వారు తెలియజేశారు.ఈనాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏఐసిటియు జిల్లా కోశాధికారి బొల్లోజు రామ్మోహన చారి,జిల్లా కమిటీ సభ్యులు ధారావత్ రమేష్, మినీ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ కార్యదర్శి సోమారపు యాకయ్య,హమాలి నాయకులు వేల్పుల వెంకన్న, గుగులోతు రాజు, ధారావత్ వీరన్న,నేరడ వీరస్వామి, కస్తూరి వెంకన్న, నారబోయిన రాజు,దుగ్గిరాల వెంకన్న, సముద్రాల మల్లయ్య,బానోత్ ఈసు,సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో స్క్రాప్ దొంగిలించి అమ్ముతుండగా పట్టుకున్న సిఐఎస్ఎఫ్ విజిలెన్స్

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో స్క్రాప్ దొంగతనం యత్నం సిసిఐఎస్ఎఫ్ సిబ్బంది అప్రమత్తతతో భగ్నమైంది. వివరాల్లోకి వెళ్తే ు తేదీ 28.08.2025 సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో ఎన్టీపీసీ టౌన్‌షిప్ నుండి ట్రాక్టర్ల ద్వారా స్క్రాప్ మెటీరియల్స్ తరలింపు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం సిఐడబ్ల్యూ సిబ్బందికి చేరింది. దాంతో ప్రధాన ద్వారం వద్ద %జ×ఔ% విజిలెన్స్ టీమ్ దాడి ప్రణాళిక వేసింది.
రాత్రి 8.45 గంటల సమయంలో %ూూ ఔ 2445 / ూ ఎ% 3790 నంబర్ గల ట్రాక్టర్, %ూూ 15ూ% 7800 నంబర్ గల హైడ్రా వాహనం అన్‌లోడింగ్ సైట్ నుండి వస్తూ పట్టుబడ్డాయి. ఈ వాహనాల్లో భవన నిర్మాణానికి ఉపయోగించే ఇనుప సామాగ్రితో పాటు దాచిపెట్టిన 170 కిలోల స్క్రాప్ మెటీరియల్స్ కనుగొనబడ్డాయి.
విచారణలో %-
%ఎ. సతీష్ (పాస్ నం. 59732), ఎలిని ఇంజనీరింగ్ వర్క్సకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్,
గుడ్డు కుమార్ సింగ్ (పాస్ నం. 858206), న్యూ టెక్ ఇంజనీరింగ్ హైడ్రా డ్రైవర్,
కబీర్ అన్సారీ (పాస్ నం. 913318), న్యూ టెక్



ఇంజనీరింగ్ (క్రేన్ ఆపరేటర్)
స్క్రాప్ వస్తువులను అక్రమంగా దొంగిలించి, టౌన్‌షిప్ ప్రధాన గేటు పక్కన ఉన్న స్క్రాప్ దుకాణంలో విక్రయించాలనే ఉద్దేశ్యంతో తరలిస్తున్నట్లు బయటపడింది.
దీంతో ముగ్గురు నిందితులను, వాహనాలను, స్వాధీనం చేసుకున్న స్క్రాప్ మెటీరియల్స్‌ను ఎన్టీపీసీ యాజమాన్యానికి అప్పగించారు. కాగా పలువురు కాంట్రాక్టర్లు భవన నిర్మాణాల నిమిత్తం ఎన్టిపిసి నుంచి తీసుకున్న స్క్రాప్ ను టెంపరరీ టౌన్షిప్ లోని కాంట్రాక్టర్ కార్యాలయాల వద్ద బహిరంగ ప్రదేశాల్లో ఎన్నో రోజులుగా ఉంచుతున్నారు. ఎన్టిపిసి యాజమాన్యం సదరు స్క్రాప్ వివరాలు మిగులు వివరాలు సకాలంలో తీసుకొని స్వాధీనం చేసుకోకపోవడం వల్ల ఇలాంటి దొంగతనాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. మిగిలిన స్క్రాప్ ను అప్పగించడంలో కాంట్రాక్టర్లు కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

## రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్లను విడుదల చేయాలని వినాయకునికి వినతి పత్రం అందజేసిన ఏబీవీపీ నాయకులు

కరీంనగర్/హుజురబాద్/ఆగస్టు 29/అక్షరం న్యూస్:
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్ మరియు స్కాలర్షిప్లను విడుదల చేయాలని హుజురాబాద్ "వినాయకుని"కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అజ్ఞానం తొలగించి,తగిన బుద్ధి చెప్పి విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్ , స్కాలషిప్లను విడుదల చేసేలాగా దీవించాలని వినాయకుడిని కోరామని అన్నారు. ప్రభుత్వాలు మారిన విద్యార్థుల గోసలు మారడం లేదని, ఆరు పథకాల పేరిట రాష్ట్రాన్ని ఆగం చేసిండు ఈ ముఖ్యమంత్రి అని మండిపడ్డారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్స్, స్కాలర్షిప్లను విడుదల చేయకుండా కాలక్షేపం గడుపుతున్నాడు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని విద్యార్థులకు రావలసిన ఫీజులను 8300 కోట్లను పెండింగ్ లో పెట్టింది. తద్వారా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విదార్థుల దగ్గరి నుండి వసూలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. హాస్టల్లో కనీసం మౌళిక వసతులు లేకుండా విద్యార్థులు అనారోగ్యానికి గురై చనిపోతున్న ఈ ముఖ్యమంత్రి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం చాలా బాధాకరమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్ లో వసతులు సరిగా లేని కారణంగా అద్దె భవనంలో విద్యార్థులు ఇరుకిరుకు గదుల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు మెస్,కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని తద్వారా నాణ్యమైన భోజనం అందడం లేదని దీనికి ప్రభుత్వ వైఫల్యం మే కారణమని ఆరోపించారు.తదితర పరిసరాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనారిటీ గురుకులాల్లో టీచింగ్-నాన్ టీచింగ్ సిబ్బంది లేని కారణంగా విద్యార్థులే చదువుకోవాల్సిన దౌర్భాగ్యమైన స్థితికి దిగజార్చింది దీనితోపాటు గురుకుల లో నిత్య కృత్యంగా మారిన ఫుడ్ పాయిజన్ లను అరికట్టలేక పోయింది. అధికారులు మంత్రులు పేపర్ల ప్రకటనలకే తప్ప సమస్య పరిష్కారం జరిగిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. మత్తుమాదకద్రోగాలు గంజాయి విచ్చలవిడిగా పాఠశాలలో కళాశాలల కేంద్రంగా పెరిగిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, విద్యార్థులను పట్టించుకునే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. అదేవిధంగా సకాలంలో ఫీజులు అందని కారణంగా కొన్ని ప్రైవేటు కళాశాలలో డిగ్రీ కళాశాలలో మూసివేసిన వైనం చోద్యం చూస్తుంది ఈ ప్రభుత్వం. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వెంటనే మొండి బకాయలను విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు విద్యను పూర్తిగా వ్యాపారంగా మారుస్తున్న యాజమాన్యాలపై చట్టరిత్య చర్యలు తీసుకొని గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మంత్రులు ఎమ్మెల్యేలు రాష్ట్ర ముఖ్యమంత్రి విషయాలన్నిటిపై చర్చించి నిర్ణయాలు తీసుకుని విద్యా సంస్థలను విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని హుజురాబాద్ లో కొలువుదీరిన గణనాథునికి విన్నపించుకున్నారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కొయ్యల అంజి, నగర సంయుక్త కార్యదర్శి శ్రీశాంత్ , బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ధాత్రి రైతు సేవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమం

మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 29/అక్షరం న్యూస్ :-కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురంలో శ్రీ ధాత్రి రైతు సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సందర్భంగా గుగ్గిళ్ల అరవిందా ఆచార్యుల ఆధ్వర్యంలోకుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం



జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమం ముగించారు.ఈ పూజా కార్యక్రమంలో అంబటి లక్ష్మి,సామ సృజన, లింగాల స్పందన, కళ్లెం మమత, కుసుమ స్వరూప, పాయిరాల సరోజన, కొనకటి రజిత, మంద జ్యోతి, మోడెం సుహాసిని, సింగంశెట్టి.విమల, పెండెం. నిర్మల, లాకావత్ మంగమ్మ, బాదావత్ మౌనిక, బొబ్బ. కవిత, షేకిడి పద్మ, కొనకటి.అరుణ, శ్వేతా యాదవ్, కుసుమ రాధిక, సింగిరెడ్డి. రమణ, కళ్లెం సౌమ్య.,కోడారి హైమ, లింగాల ఉపేంద్ర,చెరుకు విజయ, వాంకుడోత్ జ్యోతి, సింగిరెడ్డి పద్మ, మడుపు జయమ్మ, మడుపు మణెమ్మ, కాడబోయిన సుభద్ర పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి

కరీంనగర్/వీణవంక/ఆగస్టు 29/అక్షరం న్యూస్:
కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చెల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి కుంభం నాగరాజు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. ఇంటి నిర్మాణం చేసిన ఇంటి యజమానికి ఇంటి నెంబర్ ఇచ్చేందుకు బాధితుడి నుంచి రూ.20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. బాధితుడు ఏసీబీని సంప్రదించగా, చాకచక్యంగా వ్యవహరించి అధికారులు నాగరాజును రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీబీ కరీంనగర్ డీఎస్పీ విజయ్‌కుమార్ వెల్లడించారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609